The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) THURSDAY 6-9-1934 103475	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ శ్రావణ బ॥ ౧౩ గురువారము ౧-౧౨-౪౩ఫ. { సంచిక ౩౪

ఇండియాలో కంతటికి చాల ప్రాచీనమైన

ఈ క్రింది జీవిత భీమాకంపెనీలో చేరుడు

ది బాంబే మ్యూచువల్‌లైఫ్ అష్యూరెన్సు

సొసైటీ లిమిటెడ్.

(౧౮౭౧ లో స్థాపితము)

౧౯౩౩ లో వ్యాపారము

వ్రిపోజలులు ... ...రూ ౧౬_౨౦౦౦౦౦ లకు పైగా

డబ్బుచెల్లించినవి ... ...రూ ౧_౨౯౦౦౦౦౦ లకు పైగా

౩౧_౧౨_౩౩ నాడు

అమలులోనుండిన బిజినెస్సు ... . రూ ౩౧౦౦౦౦౦౦ లకు పైగా

	బోనసు	తగ్గింపు
సంవత్సరము ౧ కి పతి రూ ౧౦౦౦ ల మీాద	పూర్తి జీవిత భీమాపట్టాలపై రూ ౨౬ యండొమెంటు భీమాపట్టాలపై రూ ౨౧	సంవత్సరపు కిస్తీలపై నూ టికి ౨౪ వంతున

మ. ఘ. వ. నిజాంరాష్ట్ర మంతటను ఉదారములగు షరతులపై జిల్లాల ఏజంట్లును సబ్-ఏజంట్లును కావలెను. వివరములకు క్రింది విలాసమునకు వ్రాసి కనుగొనుడు:—

యస్. ఆనంద్ అండ్ కో,

చీఫ్ ఏజంట్లు

౧౮౯ సుల్తాన్‌బజారు, హైదరాబాదు - దక్కన్


మంచి జరద

దేఖ్నేమే నజర్ ఆతాహై కాలాజరద తైకీ తిబ్బీ వుసూలోంసే నిరాలాజరద పాకీజా అకర్ ఖుష్బోతో అసిలియ్యత్ యహీ మష్హూ. అంకిబర్ సేఖీ ఆలాహై పట్యాలజరద.

మిల్నేకాపతా

యం. డి. దత్తాత్రేయకంపెని సుల్తానుబజారు హైద్రాబాదు దక్కన్,

ఫీ తులా రు 0—1—0 ఫీ సేర్ రు 5—0—0



1918 సం॥రంలో స్థాపితము

వి. యస్. శాస్త్రి అండ్ సన్సు

సైంటిఫిక్ ఆప్టిషియన్సు

పాండర్సురోడ్డు సికింద్రాబాదు. దక్కన్

16 సంవత్సరములనుంచి నేత్రపరీక్షచేయుటలోను, లెక్క ప్రకారం అద్దములు తయారుచేసి సరి అయిన ఫ్రేములలో బిగించి న్యాయమయిన ధరలకు గ్యారంటీగా సప్లయిచేయుటలోను అనేక యోగ్యతాపత్రములు పొందినది మావలన నేత్రములు పరీక్షచేయించుకొని తగిన అద్దములు పొంది సుఖంపుడు.

V. S SASTRY & SONS
Scientific Opticians
Hill Street
Secunderabad—Dn

బి. జి. చిమలిగి,

గౌలిగూడ, హైద్రాబాదు (దక్కన్)

ఈ క్రింది క్రొత్త ట్విన్ రికార్డులు మావద్ద అమ్మకమునకు తయారుగా నున్నవి —

F. T. 3424	శ్రీకమల / శ్యామసుందర	ఎం నాగభూషణ / రావుగారు, గుడివాడ
F. T 3425	సంకర్షణాములు / నవనాగరీకత(పద్యం)	శ్రీ పూర్ణచంద్రరావుగారు, బెజవాడ.
F. T. 3426	రామనామ / రామని భజనంబు	జయంతి సుబ్బరావుగారు విజయనగరము.
F. T. 3427	నాకీరాజ్యము కావలె / కరుణ సౌభాగ్యంబు	నిడుముక్కల సుబ్బరావుగారు, బెజవాడ
F. T. 3430	రామా ఎంతటి / ఆనంద గోపాలబాల	ఆర్ సత్యనారాయణగారు, ఏలూరు.
F T. 3431	కృష్ణజయుడు / దినము ప్రాతఃకాలము	వి ప్రభాకరరావుగారు, కాకినాడ.
F T. 3432 మరియు F, T, 3433	బొబ్బిలి యుద్ధము వెల రూ 3_8_0 లు మాత్రమే.	

పకుపుపచ్చ లేబిలుగలవి.

10 అంగుళములవి, రెండుప్రక్కలగలవి 1 కి రూ 1_12_0.

8 అంగుళములవి రెండు ప్రక్కలగలవి 1 కి రూ. 1_6_0.

మా చిన్నకథ.

కృతఘ్నత

ఎం. యస్. వీరయ్య
(అనువాదకర్త)

శ్రీమదనంతంబగు భరతఖండంబున సకలసంపదలకు కొలనై అలరారు భాగ్యనగర ప్రాంతమందొక పల్లెటూరునందు [illegible]

[illegible]

(2)

[illegible]

3

[illegible]

(4)

[illegible]

(5)

[illegible]

మనో తర్వాత సెక్రెటరీ ఫలితము ప్రచురితమైనది. భగవాన్దాసు తరగతియందు ప్రథముడై వాడు. రామదాసునకీవార్త తెలియగా నతనికి గల్గినసంతోషమునకు మేరయే లేదు. తన్మయుడై పోయెను. "భగవాన్దాసు దుద్యోగమందు చేరిన తోడనే ఋణభారము తీరును. నీ కార్యములకు తిలాంజలినొసగెదను. ఏదేని యొక వర్తకము చేయుదును. కాని నాకుమారుడీపని కంగీకరించునా? ఇది యసంభవము. తండ్రి! నాకొరకు తామనుభవించిన కష్టమే యపారము. ఇప్పుడు మరల మీకు విశ్రాంతి కలుగదా యని చెప్పడా? నాకుమారునకేయుల్లు సరిపోవునా? వేరేయింటికి గృహము నడుపు దీపమునకై వెను పరే! ఆ బాలిక చిన్నదికదా! మనకది యోగ్యమా? కష్టపెట్టవలసిన కుమారికలదు. వారు ప్రార్థించి యొసగెదమన్నను నేనంగీకరింపను. మంచి సుగుణవతియు విద్యావతియు నే వివాహమునకు నాకుమారునికి దేగలను. మొదట నా భార్య భూషణముల [కుదువయున్నవి] విడిపింప యత్నించెదను" ఇవన్నియు రామదాసుయొక్క తృష్ణాసంబంధమగు వివిధరూపములు. అతని మనోరథమిట్లే పెరిగెను. ఉప్పొంగు తృష్ణల మొదట్లనందలి భావములు సాగరతరంగములవలె పెక్కు తేచి యుండెలేనమగును. దినమందలి యాహారసుఖము రాత్రియందు నిద్రయునుండదిలేక విచారపరంపరలయందు నిమగ్నుడగును. సూర్యోదయమైనది. వెంటనే రామదాసు యింటినుండి వెడలి కనుపడినవారికెల్ల తనకుమారుని విజయవార్త తెలుపును. మధ్యాహ్నమందు తల్లి వీధిలోని తన చెల్లెలు కొడుకుకు విజయసమాచారము తెలుపును. వారు పతిపత్నుల యదృష్టమని యెంచుట యాశ్చర్యకరము. రామదాసు సహాచరులీతనిని గాంచినంతనే యవనతవదనులగుదురు. ఏటు లైననేమి? రామదాసు తన శపథమును పూర్తి గావించుకొనెను.

[౬]

ఏ నిమిత్తముచేత ద్వాదశవర్షములే యాఫీసునందు సేవకావృత్తి నవలంబించెనో యతనికుమారుని యభ్యర్థనలో (ఉమేద్వారుగా) చేర్చుకొనరా! తత్క్షణమున దాకచేరిలో నభ్యర్థిగా యొని చేయుటకు భగవాన్దాసు నియోజితుడయ్యెను. భగవాన్దాసు కొందటి స్థితిలోనే యున్నాడా? ఈకాలపు కొందఱు విద్యార్థులు పాఠశాలలందు మత్తమవిద్యల నభ్యసించి యుండెవిధేయత, యోగ్యతలనువదలి యుపకారస్మృతి లేనివారై బయటికివచ్చెదరు. ఇది నేటి విద్యావిధానపు ఫలితమా? లేక మరేదైన యనుకొనుడు. సర్వసామాన్య ధర్మము ల భగవాన్దాసు వదలలేదు. అతనికి, తానొక సేవకుని పుత్రుడనని, తానొక యున్నతాధికారమందినను యాశకొంకము తుడిచివేయ వీలులేదని దివారాత్రములందు దేవిచారమునందుండి. "యాఫీసునుండి విముక్తుడనెట్లగుదునో" యని తలచువాడు. అంతలోనే యౌరంగాబాదునందలి కోశాగారమున రూ ౩౦ నుండి ౬౦ల గ్రేడు వేతనముగల యుద్యోగమునకు నియామకపత్రము వచ్చినది. రామదాసు ప్రయాణ వ్యయములకు ౩౦ రూప్యముల ఋణము గావించి ప్రయాణ సన్నాహములు గావించెను. భగవాన్దాసు వెడలిపోయెను. రెండుమాసములు గడచినవి. క్షేమలేఖ తండ్రికి వ్రాయడు. మరి ప్రయాణవ్యయములకొఱకు ఇచ్చినరూపాయల నడుగ తండ్రి వ్రాయించిన యుత్తరముల గొన్నిటిని త్రిప్పి వేయును. సాహుకారు బాధ రామదాసున కధికముగా పోగెను. పాపమాతడేమిచేయగలడు? కోర్టువారియును, వ్రాసినపుత్రులేమి? ప్రత్యుత్తరము గావ కసుమము ఎవరైన యుపాసగిన కుమారుని దర్శింపనేగును. అయిన నప్పనిచ్చువారెవరు? మొదటనే రామదాసు కృశాంగుడు. ఆరోగ్యము చెడినది (సాహుకారు) ఋణబాధ యవమానభరిత పదవను, కుమారుని నిశ్చింతసహిత మౌనమునకొయొకించుక ధైర్యము సన్నగిలినది. అహో! ఎంతటివ్యయప్రయాసములకోర్చి తనకుమారుసంతతి యుచ్చదశకు యోగ్యునిగా నొనర్చెను" రామదాసు లోలోపలగృశించి యొకనాడు మిక్కుటమగు జ్వరము వచ్చెను. అప్పుడప్పుడు కలవరించును. "ఈశ్వరా! నేనేమపకృతిగావించితిని? నా ప్రియతనయుడే నాకిట్లొనొసగెను. ప్రభూ! నేనెట్టి యపరాధములన్నింటిచెదను. బాలుడు తెలివితేనివాడు. తామీబాలుని తప్పు క్షమింపవలెను" కేదినములిట్టులనే భగవాన్-భగవాన్ యని కలవరించుచు, శిరోకమునొంచెను. ఎంతటిదారుణము! ఎంతటికృతఘ్నత! ఎంతటి యుపకార విస్మృతి! అహో! పరమాశ్చర్యకరముగదా, రామదాసుభార్య భర్త గతించిన దుఃఖముతో విరుగుచుండువారినడిగి తారిచ్చినసొమ్ముతో భర్త కంత్యసంస్కారములు గావించెను.

(౭)

భర్త పరలోకమునకు జనెను. కుమారుడు దూరమునై విస్మరించెను. అవిధవ కనాలనుండి యొక యుత్సుకుండెనా? సగుడు, ముగురాలైనట్లు మౌనముద్ర ధరించినది. హృదయాంతర్గత క్రోధవిచారాగ్ని యామె యాత్మను దహించి శుష్కింపజేసినది. దృశ్యప్రపంచమునందు ప్రతివస్తువుకొకమూలికలుండు, నీకేమి యెరుగనివారికి దావిగుణము గలుగదు. అట్టె పాపము! అవితంతువునకు లేటస్వపదిన దుఃఖములు! తమపుల ములనాపకా యభ్యాసములై పోయినవి, నాలుగుసంవత్సరములు అన్నమును భుజింపక, వస్త్రములు మరచిచి ధరింపక వ్రతసుతనోదల ప్రతిమాలపై గిలిగిన వస్త్రము ధరించెను. భాగ్యుని సౌభాగ్యరోపకాండలు అతని ప్రపంచమునందలి యమితా పరిత్యక్తులతో దశ మరణించెను. ఈ క్రొత్తదుఃఖము త్వరపడి వినిచెప్పదావిచెను. పవిత్రత కష్టములు బాధింపజాలవు. ప్రేమను తీయుచున్న కాలాన్సనము ఉత్పన్నమగునని తెల్పుచుండు అయిన నివ్యాధులన్ని యామె నేమిచేయగలవు? ఆమె ప్రస్తుతము ఉపవాసము పృత్యుముఖమునుండి వియుక్తి గలిగించు దేవతగా నెంచు మేలునుచేరినది. ఉమాపతియను బ్రాహ్మణుడు యీమె క్షితిగతులపై జాలివహించి దానెను దవయింట సలమొసగెను. ఎవ్వరు వినలేని అశ్రువులు గాంచలేని అత్యల్పకాలమున నీమెను వ్యాధి పాదనూపినది. వైద్యోపచారములు నేయుచువారెవరు? గృహాధికారి వైద్యాలయమునకు బంపెను. దాక్టరు అనేకవిధములచికిత్సలొనర్చిరి. జ్వరముపశమింపదు, ఆ దినములు చాల వేదన ననుభవించెను. ఒక దినము జ్వరమాకస్మికముగా దగ్గినది. స్మృతి గల్గెను. దీప మారిపోవుపుడు ప్రకాశము హెచ్చినటుల ఆ వితంతువునకు బాపుతెలివి గల్గినది. కొంతకాలమువరకామె మ్రాంతెంచునను సమయమున నుమాపతిగారిని పిలువనంపి యిట్లనెను. "మహాశయా! నేను వినాయిందాచినదాను. నాకొక కథక్రమనంది. బ్రతుకునందిచ్చలేదు. నాయంత్య సంస్కారములకు పాపిష్ఠిద్రవ్యము వినియోగపడరాదు." "హా!—హా!—హా!" "ప్రేమనుచుచున్నావు? నీదేహము ఆరోగ్యదశ నందినది—భగవాన్దాసు వచ్చియున్నాడుగదా!" యని యుమాపతి పలుకగా, "స్వామీ! వానిపే రెత్తకుడు—ఇదినా యవసానకాలము! అమృతమున నపవిత్రతాశాము విషించి యీసమయమున నన్ను దుఃఖతురాలుగా జేయకుడు. నిన్నటిదిన మిచటికి వాడు వచ్చెను. కావుననే తనకు క్రమగల్గించితిని. నేనా వానితో మాట్లాడి వానియవసాన దశలోకెలమునొయొంచుడు. నా! యాదొక క్రూరసర్పము. ఆసర్పము నాస్తవ్యముల తన్నవముల గ్రోలి నాభర్త మరణమునకు గారణమయ్యెను. అసర్పము నాసౌభాగ్యమును గఱచెను. నాడు జీవించి నాహృదయకోశమును గాల్చెను. వాడు జీవించిన నేను సంతోషహీనురాలను. దీనబంధూ, తామొకవినయము. పరమేశ్వర సన్నిధానమునకు వచ్చెదరుగదా! నాయభీష్టమును వెరవేర్చెదరేని నా దహనసంస్కారమునకా పాపాత్ముని గన్వయెన్ వగులజేయవద్దు. ఏమొలకను మేము స్వరక్తము ధారించి పెంచిలమో, అట్టిమే యొకయుం నా యుదరసంభవమగునని తెలిసినదా? ఏద పంచేశ్వరునికి సన్మతమా! యది జరిగినది. మహాత్మా! నా తుదికోరిక మదర్పదరా? ఈ యుపవిత్రపు హస్తములతో నాపార్థివపత్రము గావింపబడుటకుడు." అమాట పరిపూర్ణమగుడు ప్రత్యుపకృతి యొసగు గాత. నేటచట నున్నను పరలోకమున నీమెను ఋణస్థురాలనే యనుచు నాశ్రువాక్కులు స్తంభించెను. పరమేశ్వర సాన్నిధ్యమునకాయుమెచేరెను.

(౮)

రామదాసు సతి మరణించిన తర్వాత ౪ సంవత్సరములకు నుమాపతి కాశీపట్టణమేగెను. తిరిగి వచ్చునప్పుడు బొంబాయి పట్టణము జూడదలచెను. కోత్రికతో నాస్టేషన్లో దిగి సాయంకాలము పశ్చిమ సముద్రతీరమున చౌపాటి ప్రదేశమున విహారమున కరిగెను. అచటి భిక్షుకుల సంఖ్య యపారము. ఉమాపతి సైకతస్థలమున గూర్చుండి యస్తాద్రికి చేరబోవు భానుని యరుణకిరణ ప్రసారము సముద్రమున ప్రతిబింబించు శృంగారమును, ఆనందమును తనివిదీర యనుభవించుచుండెను. ఇతనికి కొంతమేర దూరమునందొక భిక్షుకుడు దిరిపెమెత్తుకొనుచుండెను. ధ్వని బాల్యపరిచితముగానే తోచినది. బాగుగా బరిశీలింప నాధ్వని భగవాన్దాసుది. పరమ కృతఘ్నునిదే. "మాతా పితృలగౌరవించి వారి యుపకారముసైన స్మృతివంచించనని ద్రోహులను గతు లున్నవా! అట్టి పాపాత్ములకీగల శట్టికచేరేమున్నదమున్నదా! ఇట్టి పుత్రునికన్న తల్లికంటె గొడ్రాలు మేలుగదా! విద్యనేర్పిన భగవాన్దాసునకీ తరవెను. దప్పలేదు! మాతాపితల యుసురు రూరకపోవునా!" యనుచు నుమాపతి స్వస్థానము చేరెను. "సాధుసజ్జన సంతాపం కిమాశ్చర్యం కథం?" యను శ్లోకార్థమానువరితా దుష్టపుత్ర జననము వలన సజ్జనులగు సాధువర్తనుల కెంత పరాభవ దుఃఖములు గల్గినవి! అంతటా కారత్నశాస్త్రమున "ఏకోపగుణవాన్‌పుత్రః నిర్గుణేన శతైరపి ఏకశ్చంద్రః ప్రకాశేన నక్షత్రైః కిం ప్రయోజనం" గుణవంతుడొకడే మేలు. గుణహీనులు నూర్గుర వలన ఫలమేమి? యని పెద్దలు వక్కాణించియున్నారు.

(హిందుస్తానీ నుండి)

భగవాన్‌లాల్ నారాయణ్‌జీ అత్తరు వ్యాపారము

మహల్లె కమాన్ హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపువ్వు చాయిసబ్బులు జర్ద మొదలగునవి అమ్మబడును.

జాబులు

ఉస్మానియాంధ్రగ్రంథాలయ పతనము

మధిర వరంగల్ జిల్లాలో మధిర తాలూకాకు కార్యస్థానము. మున్సిపి మొహకెమెంకరోడ్డి మొదలగు అధికారులకు ఋష్మిపట్టు పలువురు వ్యాయవాదులు, పేరొందిన సాహుకార్లు యీ పురమునందుగలరు. చిరకాలము క్రిందట యిచ్చట పలువురు భాషాభిమానులు ఉస్మానియా ఆంధ్రగ్రంథాలయమును స్థాపించి కొలదికాలము వేదశేసిరి. వారిలో మెరియాల నారాయణగారు, వెతునూరి పురుషోత్తం రావుగారు, చతుర్వేది వెంకటకృష్ణయ్యగారు ముఖ్యులు, ఇప్పుడేలో ఆంధ్రగ్రంథాలయము తీసివేయబడి తద్గ్రంథములను యెవరివారు తీసుకొనినట్లు తెలియుచున్నది. ఇప్పటి అధునిక నాగరిక భాషాభివృద్ధులకొరకై గ్రంథమాలలే ముఖ్యమని పలువురు దేశాభిమానులు పల్లెటూళ్లయందు సహితము గ్రంథాలయములను స్థాపించి జనసామాన్యములలో భాషనభివృద్ధిచేయుచున్నారు. అట్టితరి తాలూకాకు కేంద్రమై ప్రభుత్వోద్యోగులకును నిలయమైన యీ పురమందు ఆంధ్రగ్రంథాలయము లేకుండుట శోచనీయము, నాయీ విన్నవిన్నపమును గమనించి, ఉస్మానియా ఆంధ్రగ్రంథాలయ పునరుద్ధారణ గావించ ప్రార్థన. ఖమ్మం తాలూకా ప్రజాహితసమితివారుకూడా ఈ గ్రంథాలయ స్థాపనయందు కృషిసల్పి గ్రంథాలయమును అరిగి త్వరలో స్థాపింపజేయుదురని ప్రార్థన

ఇట్లు
భాషాభిమాని

నిజాంరాష్ట్రీ తృతీయాంధ్రమహాసభ

ఖమ్మంమెట్టు

"మధిర తాలూకావాసి"కి జవాబు

గోలకొండ పత్రికసంచిక ౭౫ లో మధిర తాలూకావాసిగారు వ్రాసినలేఖను చూచితిమి.

మహాసభను జరుపుకొనుటకు ప్రభుత్వమువారనుజ్ఞ ప్రసాదించెదరని యూహింపబడినప్పటినుండియు ఆంధ్రపత్రికలోను, గోలకొండ, సుజాత్రికని పత్రికలలోనను వివిధస్థలములవారాహ్వానించెదరని సూచింపు సూచనలలో ఖమ్మముపేరు చేరియున్నది. పిమ్మట పూర్తిగా ప్రభుత్వాజ్ఞ లభించిన యనంతరము ఆహ్వానమునకు యత్నపడుచు మరికొంతకాలము వృధాగా విడంబము చేయుటకంటె నిసదవకాశమునకు త్వరానుష్ఠానములోనికి తెచ్చుట మంచిదని తలచి కార్యసాధన పూనికగలకొందరు ఆహ్వానసంఘమును గాకూడ సంఘముయొక్క ఎన్నికలను అప్పుడే ప్రకటించకయే యాహ్వానమును పత్రికాముఖమున ముమ్మంటు ప్రకటించిరి.

శోభాయమానముగ సభానిర్వహణము జరిగి ఖమ్మమునకును, చుట్టుపక్కలయుండుబోటును సంబంధముగలయితర తాలూకాలవారందరికిని సార్థకత ప్రశస్తి కలుగుటయే యందరియొక్కయు వాంఛితార్థమనియు తలంచి అందరును తోడ్పడెదరని దృఢవిశ్వాసమును గలిగియుండుటవలననే మేమీ యాహ్వానమునకు సాహసించి తరువాత యాహ్వానసంఘముయొక్క బహిరంగప్రకటనల నుపక్రమించి కార్యసాధనకు గడంగితిమి. "మధిరతాలూకావాసి" గారు సూచించినట్లు ప్రత్యేకాధికృతలకొరకింకి భిన్నాభిప్రాయములతో కొనసాగని చేరికను కాంక్షించక కేవల దేశసౌభాగ్యవాంఛనే యాదర్శముగా నెంచినచో, అందరుమసలుదీరుల మాకు తోడ్పడి మా యాహ్వానసంఘముచే మహాసభ సమావేశ ప్రయత్నములందు నేర్పాటుచేయు యుపశాఖలలో జాల్గొనియు, తాలూకా యుపసంఘములగూర్చియు మహోపకృతిని గల్పించుచు, సలహాలనిచ్చుచు మాకు తోడ్పడుటకు తా మెంతవరకు సిద్ధముగానున్నదియు ప్రకటించినచో వారియుత్తమసాయమును కృతజ్ఞతాపూర్వకముగా నందుకొనుటకు సంసిద్ధులమైయున్నాము. కేంద్రసంఘకార్యదర్శులగు మహారాజశ్రీ మాడపాటి హనుమంతరావుగారి యభిప్రాయములను పాటించుటగూడ యాహ్వానసంఘమువారి నిరపాయమగునడకను, సభాకల్యాణమునకు సాధనములను కలిగించునని తలంచుచున్నాము.

గారికలుగు మున్నగువారి విషయమై మహాసభలో చేయవలసిన సేవాసహాయక విషయములలో దేశ, కాల, పా

క్రమముల ననుసరించి నడచుటకు ఆహ్వానసంఘము ప్రయత్నించుచున్నదిగాని తెలంగాణమును బాంధవమాత్రముగా ప్రదర్శించి ప్రతికూలసందర్భములను కలిగించుకొనుట కిచ్ఛగించలేదు. పత్రికా ప్రపంచమునందు మహాజనుల యభిలషిత మార్గవిశేషములను సానికుల యభిమానాదర విషయవిశేషను మహాసభవారి యభిప్రాయ ప్రాధాన్యములను అన్నిటిని సమన్వయపరచుకొనుచు యుచితసంఘసంస్కారవిషయిక తీర్మానములను ప్రవేశపెట్టుటకు ప్రయత్నించెదము.

మహాజనులు తీర్మానములను ప్రతికూలముగను మాచింపవచ్చునని మనవి.

ఇట్లు విన్నవించు
అయితరాజు తడికంటె రామరావు
ఆహ్వానసంఘాధ్యక్షుడు
టోకూరు వెంకటరామరావు
ఆహ్వానసంఘకార్యదర్శి

మాంసాహార విసర్జనము

సిరిసిల్లా గ్రామమున న్యాయవాదులలో పలుకుబడిగల మున్నూరుకాపు తెగలో చేరిన వకీలు భూమయ్యగారు చ. ఉగాది ఆదివారమునుండి జీవహింసవదలి సాత్వికాహారమును భుజించుచున్నారు. వీరుఒకరే గాక వారికుటుంబముకూడ మాంసాహారము వదలినారు శ్రీవారికి ఒక పుత్రికారత్నము కలదు. ఒక పుత్రుడుగలడు వారియుద్దరికి వేదాంగ గ్రంథముక్కలు వాదవివాదముగా చెర్చినారు (అందులో ఏకేశ్వరోపాసనమరియు జీవహింస చేయదలగు సారాంశములు గలవు. ఉభయవాద వివాదములు వినినప్పుడు కన్నులనుండి ఆనంద బాష్పములు గారెను. ఇట్టి వాదవివాదము జీవరక్షక మండలివారికి చాలలాభముకల్గజేయును. శ్రీవారికి మండలివారు వ్రాసి దానిని పుస్తకరూపముగ ప్రకటించిన, బాలికలకు చాల ఉపయోగకరముగా నుండును. మొన్నటి గ్రంథాలయ ప్రారంభ సమయమున విని యెంత సంతోషనందించితిని. కావున జీవరక్షకమండలివారు ఇచటికి ఒకసారి వచ్చి ప్రచారము సల్పిబాలికకాంచర వాదవివాదమువిని దానిని ప్రకటించిన, హిందూబాల బాలికలకు ఎంతో ఉపకారము చేసిన వారగుదురని నేను ప్రార్థించుచున్నాను.

ఇట్లు
ఒక సిరిసిల్లా నివాసి

తరీధారా భరింపలేము

చిట్యాల రైతుల మొఱ

చిట్యాల

మేమిదివరకు ఈసంవత్సర ఆషాఢ బ॥ ౧ ని సువారమునాటి గోలకొండపత్రికలో „చిట్యాల రైతుల మొఱ" అను శీర్షిక క్రింద ప్రభుత్వము వారికి ఒక విన్నపత్రమంపుకొంటిమి. కానిపై మ. ఘ. వ మన ప్రభువుగారిదృష్టి సారించెనో లేదో తెలియదు. ఒకసారి అమ్మాయని పిలచినంతనే తల్లి అన్నం బిడునే? కావున దయామయులగు ప్రభువుగారిని మరల వేడుచున్నాము.

ఈ సంవత్సరము ఇంతవరకు మా గ్రామములో వరదలు బారు గొప్పవర్షము కురియక చెట్లక్రింద తడియని తుంపిరుల వర్షము కురిసెను. ఒకవైపు వర్షము పడుచుండగా వరిపొలము ఎండిపోవుచున్నవని మోటలు తోలుచునే యున్నారు. వర్షము కురియుచుండగా మోటలు తోలుట ఎంతకష్టమో అనుభవించుచున్న మా రైతులకేగురు! ఏమంటి వర్షపు చినుకులుపడి మోటదారు బురదలయి, దానితోడు మోటలుతోలు యెద్దులు దానిలోనే మలమూత్రములు విసర్జించుచుండగా బురద అధికమయి మనుష్యులకు యెద్దులకు నడవలేనంత కష్టముగానుండెను. ఒక్కొక్కప్పుడు పశువులుజారి క్రిందపడిపోవును. ఈదురవస్థ సహింపలేక మోటలు విడుచుదమన్న చేను బావులక్రింది పొలములు ఎండిపోవునన్న భీతి.

చేరుబావులి భూములు చేరు తాలాబులకై నీరు చాలక ఎండిపోయినను లేక మరియే కారణములవల్ల పడావున్నను మాఫీ ఇచ్చునట్లుగా ఇవ్వక ఎండిన పండిన ఒకే తరికం సర్కారువారు వసూలుచేయుదురు. ఈ తేడము సర్కారువారు రైతుకు కౌలక్రింద్ర ఇచ్చుచున్నారనియా? లేక పశువులు మేతలగుదాని కౌలిచ్చుచున్నారనియా, కల్పించనైనది!

ఇప్పుడు సుమారు పదిహేను దినములనుండి మాకు మాఘా లేక లేగవంత హైల గాలి వీచుటచే చేరుబావులి కరిపొలములన్నియు ఎండిపోవుచున్నవనియు మేము రాత్రి ౧౨ గంటలప్పుడు మోటలుకట్టి తెల్లవారినదిమొదలు సాయంత్రమువరకు తోలుచున్నాము. కొందరిప్పుడు విడువకుండనే తోలుచున్నారు. మోటలు విడిచినవెంటనే యెద్దులు కాళ్లతిప్పుటచే నడవకక్కరలేక అచ్చేటనెక్కపడుచున్నవి. లేచిన కర్యాతనైన వాటికొక్కరపునిండ ఆహారము దొరకగలదన్న ఆశలేదు. అప్పుడు ఎండాకాలములో పశువులకై అలికవజొన్న పూర్తిగా అయిపోయినది. ఇక ఎప్పుడు భూమిపైన వేసిన ఆ మోటల సద్వినియోగము: భూమిపై క్రిస్త్రి నిర్మితంబైన వచ్చిన ఇవేకము తెరుగలేదు. కష్టమా, ఆధిక్యమా యున్నది పవిత్రతెట్లు జీవించునో తోచదు. మాలోకొందరు రైతులు వ్యవసాయము పనులుమాని తామును తమ భార్యను పొరంచే కష్టము కూలిపనులు చేయుచున్నారు. దీనిచే రైతుల కెంతకష్టమో చదువరులే ఊహించగలరు.

ధాన్యములకు ధరలధికముకొనున్న కాలములో మాకు సముద్రానుకూలముగా గొప్పవరములు గురియుచుండెను. అవరసహాయములవల్ల మా చేరుబావులి భూములు దున్నుకొనుచుండెడివారము. కాని ఈ రెండుమూడు సంవత్సరములనుండి ఇదేమి విపరీతమో వర్షములులేక మాకుఫలించు ఒకచేరుబావులిపంటకూడ దక్కదయ్యె. దీనికితోడు ఇప్పుడుమేము మోటలుతోలి రెండుమూడు దినములకు ఒకమడితడిపి దున్నుచున్నాము. ఇటు మాడి బావులలో నీరులేకనందున పోవుచున్నది ఒకవైపువరిపొలములు నీరుచాలక ఎండిపోవుచున్నవి. ఇట్టి కష్టమునుండి కాపాడువారు ఎవ్వరుగలరో యని చేతులుపైకెత్తి ఈశ్వరుని వేడుచున్నాము. ఇంతశ్రమ చేరుబావులి భూములకు కలిగినప్పటికి పైరులుమాత్రము తృప్తికరముగా, లేక రోగములచే నిండియున్నవి. ఖుష్కి పంటలన్న మాకసలే గిట్టవు వీటికథ ఇదివరకే తెల్పియుంటిమి.

పాడిపోయిన (మునద్దిమా) బావులక్రింద తరీభూములు పడావున్న సుమారు రెండుమూడు సంవత్సరములనుండి ఖుష్కిధారా వసూలుచేయుచుండిరి. దీనిచే రైతులకు కొంత మేలుగానుండెను. కాని ఇప్పుడు అట్టిగష్తి రద్దుపరచబడినదని ఈ సంవత్సరము తరీరకం వసూలుచేసినారు. రైతులకు పాడిపోయినబావిని పునర్నిర్మాణము చేయుటకు శక్తిలేకయున్నను అట్టిభూమిని పడావాపెట్టి ఎన్నియో పాట్లుపడి సర్కారువారికి తరీరకం చెల్లించవలసినదే!

చేరుతాలాబు భూములను ఎనిమిది పది దినములుదున్ని వద్దుఅలికిన, సర్కారి నీరువల్ల వద్దుఫలించును కాని చేరుబావులి భూములకు, రాత్రింబవళ్లు యెద్దులు మనుష్యులు మోటలు తోలుచునే యుండవలయును. ఈ మోటలు తోలుటకు తొండము, బొక్కెన, త్రాళ్లు మొదలగునవి పలువిధమైన వస్తువులు కావలసియుండును. బావులలో నీరు దొరకనట్టయిన రైతు తనసొంతఖర్చుచే త్రవ్వించవలయును.

ఇంతటి ఖర్చు, మరియు ఇట్టి శ్రమలచే పండుచున్న తరీ చేరుబావుల భూములపై సర్కారువారు తరీరకం నిర్ణయించుటచే రైతులకు గొప్పనష్టము కలుగుచున్నది. గాన దయామయులగు నిజాం ప్రభుత్వమువారు, ఈ కృశించుచున్న బీద రైతులపై దయదలచి చేరుబావులి అనుభవము తీసివైచి వాటి కన్నిటికి ఖుష్కిధారా నిర్ణయించి తమరైతుల కాపాడగలరని పదేపదే ప్రార్థించుచున్నాము.

ఆర్థిక దుస్థితి ఇంక అటులేయున్నది. మొత్తముపై ఈ సంవత్సరము మరింత విపరీతముగానే యున్నటులున్నది. కాన ఇదివరకు ఇచ్చినరీతిగా యీ సంవత్సరముగూడ అన్నిలు, దువ్వం కిస్తులలో నాల్గవభాగమున మాఫీ ఇవ్వగలరని ఆశ! యీశ్వరుడు మా యీ కోరిక నెరవేర్చుగాక! మాఫీ ఇచ్చినటులయిన డివిజన్ బందోబస్తు ఆయిన గ్రామములకు హెచ్చింపబడిన రూపాయికి నాల్గణాలు ఎక్కువ మాఫీ ఇవ్వగలరని మా ఏలిన ప్రభువుగారిని వేడుచున్నాము.

ఇట్టి మాఫీలు ఒక్కొక్క సంవత్సరములకే కాని చేరుబావులు అనుభవము తీసివేసినట్లు అయిన రైతు శాశ్వతముగా మేలును బడసి, మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు శాశ్వతకీర్తి బడయగలరు.

చిట్యాల తా॥ నల్లగొండ
తేది ౨౩ మెహరు స్న ౧౩౪౩ ఫ. } ఇట్లు
యం. రామా, రెడ్డి రైతు

అపూర్వతరుణము! ఆనందదాయకము!
ఆంధ్రభాషను ఆంధ్రులు పోషింపక
మరెవ్వరు పోషింతురు!!!
లఘు, టీకా, తీకా సహిత

శ్రీమదాంధ్ర మహాభారతము

ఒక్కొక్క సంపుటము పదుకొండుఅణాలు మాత్రమే.

౧౮ పర్వములు ౧౮ సంపుటములుగా వచ్చును. శాంతిపర్వమునుండి నాలుగు సంపుటములు తయారులోనున్నవి. మాసమునకు రెండు వేల చందాదారులకు సప్లై చేయబడుచున్నవి. నైజాము రాష్ట్రములో ప్రతిపట్టణమందును మంచి కమీషనుపై పనిచేయు ఏజంట్లుకావలెను.

వివరములకు:—
మేనేజింగ్ డైరక్టరు.
ఆంధ్రగ్రంథమండలి. లిమిటెడ్.
మారిసుపేట. తెనాలి.

జిల్లాల వార్తలు

భక్తులపై అక్రమమైనపన్ను

వేములవాడ రాజేశ్వర దేవాలయములో భక్తునికిని అర్చకునికిని సంఘర్షణ

౨౫-౧౧-౧౩౪౩:—

వేములవాడలో ప్రసిద్ధమైన రాజేశ్వర దేవాలయము గలదు. ఇక్కడికి ప్రతిసంవత్సరము శివరాత్రికి లక్షలకొలది జనులు వచ్చుచుందురు. ఇట్లుదేవదర్శనార్థమై యాత్రికుల యనుసరించువచ్చు యాత్రికులనుండి „చాప" యను పేర నాల్గుడబ్బులు వసూలుచేయు ఒక ఆచారము ఉన్నది. అట్లిసలివ్వనిది దేవాలయములోనికి పోనియరు. తప్పించుకొనిపోయినవారు ఎంతవారో దాగలవారైనను వెటికి అర్ధచంద్ర ప్రయోగము చేయబడును. ఈవిధముగా „చాప, అనునది వసూలుచేయబడునని దేవాలయపు గోడలపైనెట్టి నోటీసుగాని అగుపడదు. ఈ „చాప, వసూలుచేయు అధికారము ఎవరివలన పొందబడినదో తెలియకున్నది. చుట్టుప్రక్కల గ్రామములలోనుండు ప్రముఖులకును, దేశాయిలకును పలుకుబడిగలవారికిని „చాప, చెల్లింపనవసరము లేకయే ప్రవేశ మొసగబడుచున్నది. ముఖ్యముగా బీదలే ఇది చెల్లింపవలసివచ్చుచున్నది.

మొన్న ఇచటికి హైదరాబాదు నగరనివాసులగు శ్రీయుత శంకరగంగయ్యగారు వారి అనువాయకూడవచ్చియుండిరి. వీరు దర్శనార్థములోన ప్రవేశించి కొంతమార్గముపోగానే అర్చకుడువచ్చి రెండురెట్టలు పట్టుకొని నెట్టివేయ మొదలుపెట్టెను. శంకరగంగయ్యగారు ఆచటయుండిన బ్రాహ్మలతో నేను శివదర్శనార్థము పోవుచుండ ఆడ్డపడు టెందులకు ఇట్టిపద్ధతి ఎచటను గానరాము అనిరి. బ్రాహ్మలందరు డబ్బులు యివ్వవలెననిరి. శంకరగంగయ్యగారు అర్చకునిత్రోయగా ఆ అర్చకుడు ఆవలికిపోయెను. ఇంతలోవీరివెంట శ్రీయుత బోజనరిషీమ్ములుగారుకూడ ఉండిరి. అంతవరకు మెటుకెక్కడినో యుండినవారు వచ్చి బ్రాహ్మలను శంకరగంగయ్యగారిని కూడ సమాధానపరచగా సంక్షోభము కలుగుట తప్పిపోయెను.

ఇదంతయు భక్తులనుండి నిర్బంధముగా అయితే అక్రమముగా „చాప, అనుపేరడబ్బులు వసూలు చేయబడుటవల్లనే గదా! క్రమముగానున్నప్పటికీ ఇట్టిపద్ధతి మాన్పింపబడుటకు పెద్దలుకృషిచేసిన మంచిది.

గోలకొండ కవులసంచిక

ఈ సంస్థాన ప్రభుత్వముయొక్క భాషయె న్యాయస్థలోను, కాలేజిలలోను చదువు నేర్పబడుటకు సాధనభాషయు, అకారణముచే ప్రాధాన్యము వహించియుండు ఉర్దూభాషతోపాటు, తక్కిన మూడు, ముఖ్య దేశభాషలగు తెలుగు, కన్నడము, మహారాష్ట్రము క్రమముగా తాటి యథార్థస్థానమును పొందుచున్నవని తెలిసికొని మేము సంతసించుచున్నాము.

ఉదాహరణార్థము, ఈ సంస్థానాంధ్రులచే కవుల సంచిక నొకదానిని ప్రకటించుటకు యత్నము చేయబడుచున్నది. అందువలన తెలుగు మాట్లాడు జనులలోనుండు కవిత్వశక్తికి ప్రకాశము ఇచ్చు అవకాశము ఒసంగబడిన దగుచున్నది.

—హైద్రాబాదు బులెటిన్.

శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

ఉచ్చమగు ఫలాహారములు, మంచిభోజనము. ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు హోటలులో లభించగలవు. సేవరీ సామానులుకూడ ఇచట అమ్మబడును.

కే. యస్ కృష్ణయ్య ప్రొప్రయిటర్
అజీజ్ బిల్డింగ్, "సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్" ఎదుట,
కింగ్ కోఠీరోడ్డు, హైద్రాబాద్ దక్కన్.

మహబూబాబాదు ఖాన్గి పాఠశాల ఆయుస్సు

ఇంక ఒక సంవత్సరమువరకే

(విలేఖరి)

ఇచ్చట ఒకఖాన్గి పాఠశాల కొంతకాలమునుండి పని చేయుచుండెను. ఖాన్గి పాఠశాలలు ప్రభుత్వమువారి సెలవు లేనిది స్థాపించగూడదను నియమము ననుసరించి ఖాన్గి పాఠశాలయొక్క యుపాధ్యాయుడు ప్రభుత్వమువారి అంగీకారము కోరగ మీదట ఎంతో కష్టముమీద ఒక సంవత్సరము కొరకు సెలవు లభించినది. తదనుసారము సంవత్సరకాలము గడచినందున నిజామాబాదు తాలూకాదు (విద్యాశాఖాధ్యక్షులవారి) కార్యాలయమునుండి వచ్చిన తాఖీదు ప్రకారము జిల్లా తాలీమాతు సెలవు పొందినది గాన బానిప్రకారము ఈపాఠశాలను మూసి వేయవలెనని ఖాన్గి పాఠశాల ఉపాధ్యాయునకు పంపియున్నారు. ఈవిషయము మహబూబాబాదులోని సర్కారీపాఠశాల హెడ్మాస్టరుగారికిని, వాజదు సాహెబుగారికిని వ్రాసియున్నారు. యీవార్త ఖాన్గిపాఠశాల ఉపాధ్యాయునకు పిడుగువలె వచ్చినది.

యీపాఠశాల ఇచ్చట ఉపయోగకరముగ పనిచేయుచున్నది. జనులును సంతోషముగా తమబాలురను దీనికి పంపుచున్నారు. కాని దీనియుణికి స్థానిక సర్కారి పాఠశాల ఉపాధ్యాయ మహాశయునకు అనామోదకరముగ నున్నది. ఎందుచేతో తెలియదు. బహుశః వారిపాఠశాలకు రావలసిన బాలురు యీ పాఠశాలకు వచ్చుచుండిరేమో, లేక యీ పాఠశాల ఉన్నచో వారిపాఠశాల వృద్ధికి రాజాలదని భయమో, సర్కారి పాఠశాలలో విద్య బాగుగా చెప్పినచో ఖాన్గిపాఠశాలలు సహజముగనే తగ్గగలవు.

సర్కారువారు ఈ సంగతుల గమనించి ఈపాఠశాలకు అనుగ్రహ పూర్వకముగా కాలనిర్ణయముతో పనిలేకుండ సెలవు యిప్పింతురని మనము ప్రార్థింతము. తరువాత దైవమున్నాడు.

ముల్కీ వస్తుప్రదర్శనము, భోనగిరి

ఇందులో పుస్తకముల అట్టలు కట్టుటయందు ప్రథమ బహుమతి మహబూబియా కార్ఖానావారికి బంగారుపతకము దొరికినది.

పాఠశాల మందిరమునకు స్థాపన

వరంగల్లు మీరుదేశాయిగారు కరీం నగరములోని ఉన్న ఒక పాఠశాలకు శంకుస్థాపనోత్సవము జరిపిరి.

పురాతన కట్టడముల రక్షణలలో రాయచూరు అవ్వల్తాలూక్దారుగారి శ్రద్ధ

రాయచూరు పురము వృద్ధిపరచుటకై మిగుల శ్రద్ధ కొనుచున్న అచ్చటి అవ్వలు తాలూకుదారుగారు రాయచూరులోఉన్న పురాతనములగు కట్టడములవద్ద సంరక్షించవలయుననియు విశ్వసించినాడట ౧ ఆజూరు ౧౩౪౪ ఫసలి నుండి యిచ్చట నల్లాలద్వారా నీరు జారీ చేయబడుచున్నది.

సిద్దిపేటలో కలరా తగ్గుట

ఇచ్చటనైనా మహామువలనగలిగిన (కలరా) వ్యాధి తగ్గినది. మున్సిపు సా॥ నగరమునుంచి తిరిగివచ్చి పనిచూచు కొనుచున్నారు. ఇచ్చటి రోడ్డుమీద మోరముపరచి బాగుచేయుచున్నారు.

రాయచూరులో టాకీ

ఇచ్చట „అలీబాబా" అనునాక ప్రదర్శనాలయము స్థాపింపబోవుచున్నారు. యజమానులు అబ్దుల్లిఖాన్ సా॥ గారు వీరికి నాంపల్లిలో అలీప్టోరులను వర్తకశాలకలదు. వారేవీరు?

వెంకటరావుపేటలో పాఠశాల

అన్సాన్పేట తాలూకాలోని ఈగ్రామమున లోకల్బోర్డుమునుంచి పాఠశాలకై యిల్లు కట్టించిరి.

బాట బాగులేమిచే బండ్లక్రింద బడి చచ్చుట

(విలేఖరి)

తేదీకల్లు ౨౯ మెహరు ౧౩౪౩ ఫ.

తేదీకంటి సమీపమునగల అనంతవరము పోలిసుమంత్ర ౧౧ మెహరునాడు ఒక వ్యవసాయి వెందు బండ్లక్రిందబడి రెక్కలువొక్కలువిరిగి అప్పుడేమునలెలుగి చక్కదిక్కులేక చచ్చెను. నాడు సమీపమునగల తేళ్లనుండి బండ్లనింపి తర్వ నింపుకొని ఇల్లు కాపుకు బోవుచుండెను. బాట యెగుడుదిగుడుగ నుండుటచే బండి బోరగలబడెను. మాయకుడిబాగా బండిలేచుటచే నా క్రిందబడి చచ్చెను. అసలు బండిబాటలు మంచిగా లేవు. అందులో వానకాలము. ఎటులగాచినమెురద! బాగులు భక్తులకోసం దూరమున్న ఇన్ష్యూరెన్సువలెనంటే రెండుమూడు కోసులు కాలవరము. ౧౧ తరువాతకంటె ధాన్యపుధాన్య మిచ్చుట దుస్తరము. బురదలో ఈ డ్బి వ దు రి యిచ్చినదానికి వచ్చిన్నట్లుటయు, ఒకప్పుడు బాగాగా మున్నలులచచ్చుటయు సెంతకాలమో చోటు. వ్యవసాయకుడా! నీకష్టమెవరైన జూతురా?

వర్షములో తోటల అవసరము

(ఒక విలేఖరి)

తేదీకల్లు; ౨౪ మెహరు ౧౩౪౩.

ఆశ్లేషసాంతము వానలేని దినములేదు. చెరువుకుంటల కొక బిందువుకూడ జారలేదు, ఒకవైపు మాటుబెట్టుచునే యుండెను, ఇంకొకవైపు బురదలో జారుచుండగా తోటల గొట్టుచునేయుండిరి. ఇది వ్యవసాయకుల ప్రయాస. మఖకార్తిలో మంచివానలు కురియునని వ్యవసాయకులు కొండంతయాసతో మొగులుదిక్కు జూచుచుండిరి. కాని మఖసాంతము మావైపు ఒక చినుకుకూడ పడలేదు. „మఖకార్తి యెునపయ్యి ఉయ్యాల" అనబడిన "చేలంతయుయ్యాల" అని కర్షక స్త్రీలు పాడేపాట ఇప్పుడు సార్థకము గాకున్నది. వరిపైరులు, జొన్నలు మొదలైన పైరులన్ని ఇప్పుడు బిఱుపొట్టలతో నున్నవి. వానలులేక పైరు లెండినయెడల భవిష్యత్తు వ్యవసాయకుని జీవనము ఎంతదుర్భరము! వానమొక్కటకుండి చేలన్ని బాటుబట్టైను. తర్వాత అసలే వానలులేక పైరుల పాటులదెను. లింగాల గణపురములో అంటువ్యాధులనుండి పశువులు మరణించుచున్నవి.

౧౩౪౩ ఫ. మెహరు ౨౧ వ తేది సోమవారం నాంటి పత్రికలో ౩ వ పేజిలోని నాన్నకొండ చారిత్రకచిహ్నములని ప్రకటింపబడిన వ్యాసమునందలి మూడవపేరాలోని „చేకరాజాపుత్రుండే రుద్రదేవుడను" వాక్యమును, రెండవపోలరాజు పుత్రుడే రుద్రదేవుడగ దిద్దుకొనగలరని ప్రార్థనము.

స్థానిక వార్తలు

లాలుదర్వాజా షైట ఖాన్గి వైద్యశాలకు యిందాదు

లాలుదర్వాజా షైటునందు ఖాన్గి వైద్యశాలకు ప్రధానమంత్రిగారి అజ్ఞానుసారము , నెలకు రు. ౫౦ ల యిమ్దాదు యియ్యబడినది.

రియాయతీ జీతము మంజూరి

తప్పుదుకు హుంపేటయొక్క పిల్లలపేర నెలకు రు. ౨౦ ల జీతము యివ్వవలెనని ప్రధానమంత్రిగారు మంజూరిదయచేసిరి.

మోటారుబండితో ఢీకొనుట

హాదరుఅలీ అను మోటారు డ్రైవరు మోటరును వేగముతో దీసికొనిపోవుచు మల్లయ్య అనువాని టాంగాకు తాకినందున టాంగాయొక్క కలువిరిగి రు. ౧౦ ల నష్టముఅయెను. డ్రైవరుపట్టుపడి విచారణలో నున్నాడు.

నాసికనుండి సంగీతవిద్వాంసుని రాక

నాసికనుండి విఖ్యాతగాయకుడు పటుపండితకాంతిరావు జాదవు గణేశోత్సవసందర్భమున హైద్రాబాదునకు వచ్చిరి.

ఖానిసాను పరీక్షాగావదనిర్ణయ సంఘము

ఈ సంఘమున పనిచేయుటకై నవాబ్ డాక్టరు సాలారు జంగ్ బహద్దరు, హైకోర్టుజడ్జిగారును, మౌ. మెహదిసద్దిఖి సా॥ అఖ్తారి బారిష్టరుగారును సభాసదులుగా నియమింపబడిరి.

జీవితాంతమువరకు జీతము

అహమదీ బేగము అను నామెపేర జీవితాంతమువరకు నెలకు రు. ౫౦ ల చొప్పున జీతము జారీచేయబడినది.

ఆముదాలను పొట్టుతీసి అమ్ము విధము

ప్రభుత్వ కార్యాలయమునుండి పైశీర్షికతో మాక్రిందిప్రకటన చేరినది.—

తెలంగాణాలో ఆముదపుగింజల పంట దెబ్బతినెననియు గావున దానిని యీదిగువ నుదహరించిన విధమున పొట్టు దీసి అమ్మవలయును.

1. పొట్టుదీయువిధము:— గింజలను తడిపి పొట్టుదీసిన అవి చెడిపోవును. అందుచే వాటిని తడుపరాదు, కాయలను ఎండబోసి లోపలి గింజలకు దెబ్బతగులకుండగ కర్రతో పొట్టును విడదీయుట ఉత్తమమైనమార్గము. ఈవిధముగ పొట్టుదీయుబడ్డ గింజ జాస్తిధరను తెచ్చును.

2. అమ్మకపు విధానము:—ఆముదము గింజలను అమ్మునపుడు క్రొత్తగింజలను పాతగింజలతో కలుపరాదు. ఇటుల కలిపినచో క్రొత్తగింజలు ధరపోయి పాతగింజలధర మాత్రమే వచ్చును.

క్రొత్తగింజలను పాతగింజలను వేరువేరుగ నమ్ముట వ్యవసాయదారులకును వర్తకులకును మంచిది.

క్రొత్తపాతగింజలు కలగలుపును కొనువారు మిగుల స్వల్పధరకు అడుగుదురు. అందుచే వ్యవసాయకులకు నష్టము సంభవించును, అంతియుగాక దేశమునకుగూడ ఆముదములయొక్క ధరయు గౌరవమును తగ్గును.

క్రొత్తగింజలను పాతగింజలతో కలగలుపుటచే వానియందు క్రొవ్వు పదార్థము వృద్ధియై గింజలధర పడిపోవుచున్నదని ఎగుమతి దారులు విశేషముగ ఫిర్యాదు చేయుచున్నారు. యూరోపునకు కలగలుపు గింజలు పోవుటచే మనగింజల గౌరవము పోవుచున్నది.

డా॥ జి హెచ్. కర్మార్కర్, ఇండస్ట్రియల్ కెమిష్ట్,	డా॥ జి. ఎ. మహమ్మది, వాటివిసనల్ రహీమ్ ఖాన్, హైద్రాబాదు దక్కను

మదీనాలోని బట్టల కార్ఖానా ప్రభువుగారి విరాళము

మ. ఘ. వ. నిజాంప్రభువుగారు దీనికి సేయుచూ పాయలు (కల్దారు) విరాళము అనుగ్రహించిరి.

ఖాన్గి వైద్యశాలకు ప్రోత్సాహము

కసాయిపట్టా మహల్లాబు చౌకవద్ద నివసించు హాకీం రఘునాథుగారికి మన ప్రధానమంత్రిగారు నెలకు రు. ౫౦ ల చొప్పున ద్రవ్యసహాయము ఏర్పాటుచేసిరి.

మా లుతాలూకుదార్లకు ఫౌజ్దారీ అధికారములు

కొన్ని ప్రత్యేకపరిస్థితులనుబట్టి కొందరు అవ్వల్ తాలూకుదారులకును, మదద్గారులకును ఫౌజ్దారి అధికారములి య్యబడెనని తెలియుచున్నది. వివరములింక నుండుటబడలేదు.

కృష్ణాష్టమీ యుత్సవము

హైదరాబాదు పఠాతన ధర్మపథనాయ బేగం బజారులోని కిషన్ దాసు మఠములో ౨౫ మెహరు శనివారము నాడు రాత్రి ఒంటి గంటవరకు మిగుల వైభవముగ ఉత్సవము జరిపిరి.

ఫుట్ బాల్ షో మాచ్

౨౮ మెహరాంబాదు ఈ మ్యాచి జరిగినది. పోటీలోని వారిలో ఒకపక్షము వై. యం. సీ. ఏ. జట్టు, రెండవది సికింద్రాబాదులోని కార్తి మహోదయస్పోర్ట్సు జట్టు మొదటివారే గెలిచి వాల్గుగోల్సు అవతలివారిని ఓడించిరి.

పూనాలో నవాబ్ సర్ అక్బరు హైదరీగారి విడిది

మహమ్మదీయ విద్యామహాసభాధ్యక్షతకై పూనకేగుచున్నంతకాలము వీరు „రాజావన్సింగీయ మానను" (ధనరాజగీర్జి గోస్వామిగారి మందిరమునందు వసింతురు.)

నగరకొత్వాలీ ఖజానాతనిఖీ

నవాబు రహమతుయార్జంగు బహద్దరు కొత్వాలుగారు తమ మహకమాలోని ఖజానాను ౨౭ మెహరుమాహు పరిశీలించిరి.

పురపాలకసంఘము

ఈసంఘమువారు త్వరలో సమావేశమై పురమందిరము (టౌనుహాలు)ను పురపాలకసంఘమునకు అప్పగించు విషయమునుగూర్చియు, అష్టలుసాహిరోడ్డును రాకపోకలులేకుండ నిషేధించిన విషయమునుగూర్చియు ఆలోచించెదరని తెలియుచున్నది. ఇటీవల అష్టలుసాహిరోడ్డుపైన రాత్రివేళల రాకపోకలు కూడదని కమిటీవారు నిర్ధారణచేసిన సంగతి చదువరులకు జ్ఞప్తియుండవచ్చును.

జిల్లాగొత్వాలి అధికారులబద్లీ

ఈక్రింది పోలీసు మొహతమీనాములవద్దనోసులుమార్చబడినారు:—

౧. మౌలవిదాయతలి సాహెబు ఫ్యాపోలీసువద్దనారు } నాందేడుకు
౨. అహమదురఫీఖుసాహెబ్ నాందేడునుండి మెదకుకు
౩. అహమదుమహబూబ్‌సాహెబ్ మెదకునుండి గుల్బర్గాకు
౪. సయ్యదు హమీదుద్దీన్‌సాహెబ్ గుల్బర్గానుండి ఖుస్యాపోలీసువద్దనారికి.

క్రొత్తఆబ్కారీస్కీము అమలులేదు

ఆబ్కారీశాఖయొక్క క్రొత్తస్కీము ౧ అజారు ౧౩౪౪ ఫసలినుండి అమలులోకి రాగలదు. ఇంతకుపూర్వము ఆస్కీముకు షహరేవరు నెలలో అమలు ఆరంభమగునని తెలుపబడియుండెను కాని అట్లుజరుగలేదు.

ఆస్కీముప్రకారము పబ్లిఇన్స్పెక్టరు జీతము రు. ౫౫ నుండి రు. ౧౦౫ వరకుండగలదు. ఇదికాకమదద్గారి మొహతమీనులయొక్కయు సరిష్తదారులయొక్కయు ఉద్యోగము లుతిన్నికోరా మంజూరు అయియున్నవి.

రాజదర్శనభాగ్యము

జాగీర్దారుకాలేజిలో మతవిద్య ప్రొఫెసర్ గానుండు అహమదయలీసాహెబ్ గారికి రాజదర్శనభాగ్యము ౨౫ మెహరుమాహు లభించినది.

ఆబ్కారిస్పెషల్ ఆఫీసరునియామకము

వరంగల్లునోటేదారుకు మదద్గారుగానున్న మౌ. ఫారూఖుహుస్సేను సాహెబ్‌గారు ఆబ్కారీకార్యాలను వసూలుచేయు ఆఫీసరుయుద్యోగముపైన నియోగింపబడినారు.

"ముల్కీ" నిర్బంధమును ప్రత్యేకముగ తొలగించుట

చంచల్గూడా [హైదరాబాదు] హెడ్మాస్టరగు సయ్యదుఅబ్రాహాంషేక్ సాహెబ్ విషయమున ముల్కీనిర్బంధమును తొలగించి ఉద్యోగమిచ్చుటకు మ. ఘ. వ. ప్రభువుగారి ఆజ్ఞ అయినది. వీరుగొనుముల్కీలు అయినప్పటికి వీరికిఉద్యోగము ఇచ్చుటకు ప్రభువుగారు ప్రత్యేకముగా నంగీకరించిరన్నమాట.

యల్. యం. పి. విద్యార్థివేతనములు నిచ్చు అధికారము

యల్. యం. పి. పరీక్షకై చదువుకొనువారికి మూడు సంవత్సరములవరకు విద్యార్థివేతనముల నిచ్చుఅధికారమును వైద్యశాఖ నాజిముసాహెబ్‌గారికి యియ్యబడినది.

వైద్యకళాశాల ప్రిన్సిపాలుగారికి క్రొత్త అధికారము

ఈకాలేజి ప్రిన్సిపాలుగారికి ౨౫౦ నుండి ౭౦౦రూపాయల జీతములపైన యున్నవారిని ప్రొఫెసరులను ౨౫౦ నుండి ౪౦౦ రూపాయల జీతముగల మున్సరుబాంనియరు మదద్గారులను మొకర్రరుచేయుటకు అధికారమియ్యబడినది.

బాలికాపాఠశాలల సదరు మొహతేమిమా విభాగము

ఇంగ్లండుపతి ఈఉద్యోగము వదలుకొని ఉపకారవేతనము పొందినందున ఆ సెంటుఉద్యోగమును విభాగించి అయిదుగురు పరీక్షకురాండ్ర ఉద్యోగములుగా మార్చినారు. వీరిలోనలుగురు జిల్లాలకును బాలికల శిక్షణగరముకొరకును నియోగింపబడెదరు.

దీవానిబల్దాన్యాస్థాయనపుపరిశీలన

౨౪ మెహరుమాహు ఈన్యాయస్థానమును హైకోర్టు న్యాయమూర్తి నవాబ్ సిద్దికయారుజంగుబహద్దరు గారుపరిశీలించిరి. ప్రతిజ్ఞానులకు వెళ్ళిచూచిరి.

ఆలా (3) అభ్యర్థిచిహ్నము

3వ హాల్కాఅభ్యర్థియగు నవాబు ఫయుజొద్దీనుఖాన్ గారు తనచిహ్నము „పచ్చనికమాను"గా ఏర్పరచినారు.

శ్రీరాజాధన రాజగీర్జి గోస్వామిప్రయాణము

శ్రీవారు మహమ్మదీయ విద్యామహాసభలో పాల్గొనుటకై ౬ సెప్టెంబరు వాడు పునహానగరమునకు వెళ్లెదరు.

విద్యార్జనమునకై ఇంగ్లాండుపోవుట

నిజాముకాలేజిలో ఇంగ్లీషుప్రొఫెసరులగు మౌ. ఫజలెహక్కు గారు ౪ సెప్టెంబరువాడు ఉదయము ౯ గంటలనుండి సర్కారువారి విద్యార్థివేతనముపైన ఉన్నతవిద్యకొరకు ఇంగ్లాండు వెళ్లుచున్నారు.

హైదరాబాదు ఇంటర్ కాలేజి ఫుట్ బాలు పోటీలో నిజాంకాలేజిగెలుపు

ఆటల పోటీలో ఒకప్రక్క నిజాముకాలేజి జట్టును, వేరొకప్రక్క ఉస్మానియాకాలేజిజట్టును ఉండి ఆడిరి. నిజాము కాలేజి జట్టుగెలిచి „గిన్ని" బహుమానమును పొందెను.

పరీక్షలో గెలువనిది గ్రేడులేదు

ఆబ్కారీయిలాకా సబిన్స్పెక్టరులు పరీక్షలో కడతేరనిది వారికి గ్రేడుదొరకజాలదనియు, వెలువడినసంవత్సరములలో తయున్నగడచినవారికి మాత్రము పరీక్ష నిర్బంధము లేదనియు ఆబ్కారీశాఖవారు నోటీసు (గస్తీ) జారీచేసినట్లు తెలియుచున్నది.

గోల్డన్‌త్రెషోల్డులో జగత్‌శాంతిదినము

శ్రీమతి సరోజినీదేవిగారి గృహమున గతసోమవారము (30—౯—౧౯౩౪) నాడు ఈయుత్సవము జరిగినది. మిస్టర్ పి. పాలుగారు అధ్యక్షతవహించిరి. నవాబ్ సర్ అక్బర్ హైదరీ [హైదర్ నవాజ్ జంగుబహద్దరు, మిస్. లీలామణి నాయుడు] పాల్గొనినవారిలో ముఖ్యులు. మిస్టర్ చంద్రాచార్యులుగారును ఇతరవక్తలును ఉపన్యసించిరి. మిస్ నాయుడుగారు కృతజ్ఞతావందనములు తెలిపిరి. తరువాత విందుజరిగినది, రాత్రి ౯ గంటలవేళ సభముగిసినది.

బదిలీలురద్దు

తాలీమాతు మొహతమీములు కొందరికి బదిలీలు అయియుండెను. అవి రాబోవు వైసెల అఖరువరకు ఆగిపోయినవి. తరువాత హుకుముల అమలు జరుగగలదు.

జీవితాంతమువరకు జీతము

నాందేడుజిల్లా సంగెముగ్రామమున వసించు యూధారీబాశా అను సాధుపురుషునకు మ. ఘ. వ. ప్రభువుగారు నెలకు రు. ౨౦ ల ప్రతిమాసవేతనము అనుగ్రహించిరి.

మొకద్దమాల విషయమున హెచ్చరిక

హైకోర్టువారు క్రిందిన్యాయస్థానములకొక గస్తీజారీచేసినారు; ఏపనియైనగాని మొకద్దమాల విచారణవిషయమును ఇతరవిషయములలోను ఇదివరకు జారీఅయిన గస్తీల అనుసరించి జరుగుటలేదు, ముందుజాగ్రత్తగా అమలు జరుపబడుటకును లేనిచో ఆట్టిన్యాయాధిపతుల తరక్కీ (వేతనాభివృద్ధి) గ్రేడువిషయములందు కాఠిన్యత చూపబడును, ముందుకొత్తగా ఏర్పడబోవుచున్న ఇన్స్పెక్టరు అదాలతుగారికి ఈ విషయమున ప్రత్యేకముగ అజ్ఞలియ్యబడగలవు. ఇట్లని క్రిందిఅధికారులు హెచ్చరింపబడినారు.

డివిజనులమార్పు

అత్రాఫుబల్దా డివిజనుల విభాగము క్రమముగనున్న దానిని మార్చి ఈ క్రిందివిధముగా ఏర్పరుపబడినది

౧. షర్కీడివిజను. దీనిలో షర్కీ షమాలీ, జనూబీ తాలూకాలు చేరియుండును.
౨. గర్బీడివిజను. దీనిలో గర్బీ,తాలూకా బారూరు తాలూకా ఖజ్ఞా, హుమ్నాబాదు తాలూకాలు ఉండగలవు;

జీవరక్షామండలి ప్రాతఃకాల నగరసంకీర్తనము

గత ౨౯—౯—౩౪ వరకు నాంపల్లీ, గల్‌బల్‌గూడా (ఉస్మాన్‌షాహి) ఉస్మాన్‌పురా, ధూల్‌పేట మున్నగుబస్తీలలో భజనకులు „అహింసాగీతములబాడిరి. జీవులకట్టి బ్రాణులను జంపుట న్యాయమున, మూఢాచారమునైయున్నదనియు. దానిని త్రోసిపుచ్చుటయే సదాచారమనియు ఉపదేశకుడు గోవిందరావుగారు యుపన్యసించిరి.

డాక్టరువెన్నెల నారాయణదాసుగారు యం. డి. (ఆనర్సు) జర్మనీనుండి వచ్చుట

(విలేఖరి)

సుల్తాన్‌బజారు; ౨—౧౦—౧౯౩౪.

డాక్టరు వెన్నెల నారాయణదాసుగారు గత గురువారము 3౦వ ఆగస్టువాడు జర్మనీనుండి సికింద్రాబాదుకు దయచేసిరి. వీరు ౧౯౨౫ సంవత్సరములో మద్రాసు మెట్రిక్యులేషను పరీక్షలో గెలుపొంది, ఉన్నతవిద్య నభ్యసించుటకై జర్మనీవెళ్లియుండిరి. ఇప్పుడు శ్రీడాక్టరుగారు జర్మనీలో యం. డి. ఆనర్సు పరీక్షలో ప్రథమశ్రేణిలో తమ స్వగృహమునకు విచ్చేసిరి. వీరిని తోడ్కొనివచ్చుటకై వారి అత్యంత ప్రియసహోదరులును, సుప్రసిద్ధ నగర సంఘనాయకులును, గొప్ప కంట్రాక్టరులునగు వెన్నెల బాలారాంగారును, యొదటి సత్యనారాయణరావుగారును, ౨౯వ ఆగస్టు ౧౯౩౪, గురువారము ప్రదయము విక్టోరాబాదు వెళ్లియుండిరి. శ్రీడాక్టరుగారు వచ్చుచున్నారనువార్త వారిబంధుమిత్రజాలములో త్వరగా వ్యాపించెను. కావుననే శ్రీడాక్టరుగారి మిత్రులును, బంధువులును మరియు నగరవిద్యార్థి వసతిగృహములో నివసించెడు ప్రతివిద్యార్థియు, వారి నూపరించెదెంటయు, పొన్నాల అంతయ్య మరియు వారి ప్రియకుమారులగు నారాయణస్వామి, జనార్దనగారివంటి గొప్ప కంట్రాక్టరులును, డాక్టరు రాజన్న. యల్. యం. అండు. యస్. సుబ్రహ్మణ్యస్వామి మొదలుగాగల గొప్పఉద్యోగులును, శ్రీవారిని ఆహ్వానించుటకై స్టేషనుకు పుష్పహారములతో తరలివచ్చిరాగల శ్రీవారికి అంకితముచేసిరి. ఆనాటి స్టేషనంతయు ప్రజలతోను మోటారుకారులతోను క్రిక్కిరిసియుండెను.

శ్రీడాక్టరుగారు బొంబాయిమెయిలులో సరిగా 3—౪౫ నిమిషములకు విచ్చేసిరి. వారిమిత్రులును; బంధువులును వారిని పుష్పమాలాలంకృతులుగా చేయబోగా. వారు నిరాకరించుచు ఫిబ్రవరి మాసములో వారి ప్రియసహోదరులగు కీ॥ శే॥ డాక్టరు వెన్నెల రామదాసుగారి మరణవార్త వారికి బొంబాయిలోనే తెలిసినని కీర్తిశేషులను స్మృతికిదెచ్చుకొనుచు కంటతడిబెట్టిరి. తర్వాత డిపోజా మొదలగువారు వారినిఓదార్చి కారులో వారిని సరగృహమునకు దోడ్కొనివెళ్లిరి.

[illegible]

మకరం సహాయార్థమైన విరాళములు

౨౮-౧౧-౪౩ వ.

ఇదివరకు ప్రకటింపబడినవి ... [illegible]

[illegible]

మ. రా. శ్రీ [illegible] గారు ౧౦

,, [illegible] గారు ౧౦

,, [illegible] గారు ౧౦

,, [illegible] గారు ౧౦

,, [illegible] గారు ౧౦

,, [illegible] గారు [illegible]

,, [illegible] గారు ౧

,, [illegible] గారు [illegible]

,, [illegible] గారు ౧

,, [illegible] గారు ౧

,, [illegible] గారు [illegible]

,, [illegible] గారు [illegible]

,, [illegible] (మ. రా.)

,, [illegible] గారు ౪

[illegible]

మొత్తం [illegible]

పై విరాళములు [illegible] సహాయార్థము [illegible] ప్రకటించుచున్నాము. [illegible]

విధేయుడు,

[illegible] వెంకటరామారావు

కార్యదర్శి

హెచ్. సి. యస్. పరీక్షా ఫలితములు

ప్రభుత్వ [illegible] యిట్లు తెలిపినది:— హెచ్. సి. యస్. తరగతిలో చదువుచుండిన విద్యార్థు లందరు ౧౩౪౩ [illegible] ౧౬ వ తేదినాడు సమావేశమై పరీక్షాఫలితములను గూర్చి యాలోచించిరి. [illegible] యిరువురు [illegible] విద్యార్థులు [illegible] చేయబడునదని. [illegible]

[illegible] అర్థములు తెలుసుకొని తప్పిరి. [illegible] పరిశీలింపబడుటకై [illegible]

ఎక్కడ జూచినను ముల్కీ ఉద్రేకమే

ఈ మధ్య ఎక్కడ జూచినను ముల్కీ తత్వము విజృంభించుచున్నది. ముఖ్యముగా సర్కారు ఉద్యోగముల విషయమున ముల్కీలు ఎంతమంది [illegible] తెలిసికొనుటకు ప్రజలాందోళన పడుచున్నారు.

ఇప్పుడు యుండియాకాగున పద్ధతిలో ఈ మధ్య జరిగిన [illegible] భారతదేశము [illegible] భారతీయు [illegible] భారతీయుల [illegible] భారతీయుల [illegible] భారతీయులకు [illegible] ఇది భారతీయుల [illegible] కారణము.

సికింద్రాబాదు జిల్లా మున్సిఫ్ కోర్టులో

౧౩౪౮ వ సంll పు రిజనల్ సూటు నెం ౭౩ రు

టి. వేణుగోపాల్, గురుస్వామి పిళ్లెగారి కుమారుడు. సికింద్రాబాదు (దక్కన్)లో [illegible] వీధిలో స్టాండర్డు ఆయిల్ కంపెనీ ఆఫ్ అమెరికా [illegible] ఏజంటు. } వాది

వీరభద్రప్ప శెట్టి, బీదరులో [illegible] గంజులో నివసించు [illegible]ప్ప కుమారుడు. } ప్రతివాది

కల్దారు రూ ౧౭౬౬-౧౩-౦ లు రాబట్టు కొనుటకు దావా.

ప్రతివాదికి,

పై దావా విచారణకై [illegible] ౭-౫-౧౩౪౮ నాడు వాయిదా వేయబడినదని తెలిసికొనుము. ఆ చెప్పిన తేదినాడు ఉదయము ౧౧ గంటలకు సరిగా నీవు స్వయముగా గాని, నీ తరఫున జవాబు చెప్పగల [illegible] ప్లీడరు ద్వారా గాని [illegible] హాజరు కావలసినదని యిందు మూలమున కోరబడుచున్నావు. నీవట్లు హాజరగుటకు తప్పినచో విచారణ నీవక్షముననే జరుగగలదు.

(అ జ్ఞచే త)

సికింద్రాబాదు	వి. ఆర్. అయ్యంగారు, బి. ఎ. యల్. యల్. బి.
౨ సెప్టంబరు	యస్. యస్. రాఘవన్, బి. ఏ. యల్. యల్. బి.
౧౩౪౮	డి. యస్. అయ్యంగారు, బి. ఏ. యల్. యల్. బి.

వాది ప్లీడర్లు

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౩ ఫసలీ మహారేవరు రెండవ పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదుల ధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియవగును. హాలీ రూపాయు ౧ కి ఎన్ని సేర్లు, ఛటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	మధ్యరకపు బియ్యము	రెండవరకపు బియ్యము	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్కజొన్నలు	[illegible]	[illegible]
హైదరాబాదు నగరము	10_ 0	...	...	9_ 0	12_ 0	14_ 0	...	...	10_ 8	9_ 0
వరంగల్లు	9_ 7	19_ 9	21_ 5	6_ 13	17_ 0	17_ 8	...	13_ 12	9_ 8	9_ 2
కరీంనగరు	10_ 4	19_ 1	21_ 5	7_ 11	14_ 1	...	...	14_ 7	11_ 4	8_ 14
ఆదిలాబాదు	9_ 1	19_ 6	22_ 9	7_ 10	17_ 15	...	...	14_ 10	13_ 12	7_ 13
మెదకు	9_ 9	20_ 9	22_ 0	9_ 7	12_ 18	12_ 0	16_ 0	10_ 0	10_ 10	8_ 11
నిజామాబాదు	10_ 7	17_ 14	19_ 4	9_ 10	12_ 2	...	...	13_ 0	11_ 12	8_ 13
మహబూబునగరు	9_ 12	22_ 11	24_ 2	6_ 8	26_ 1	15_ 14	23_ 11	...	9_ 0	7_ 15
నల్గొండ	9_ 15	22_ 0	24_ 7	6_ 12	17_ 7	17_ 1	...	13_ 8	11_ 12	9_ 5
ఔరంగాబాదు	7_ 7	...	...	10_ 6	16_ 0	11_ 15	4_ 0	10_ 0	12_ 0	9_ 2
బీడు	7_ 0	...	18_ 0	9_ 6	17_ 12	14_ 4	...	...	12_ 3	8_ 2
నాందేడు	8_ 5	13_ 11	17_ 0	9_ 1	12_ 3	11_ 0	...	...	12_ 1	7_ 15
పర్భణీ	8_ 2	...	19_ 4	9_ 10	13_ 6	10_ 0	...	...	12_ 8	8_ 15
గుల్బర్గా	7_ 6	20_ 0	18_ 11	7_ 15	12_ 8	13_ 6	10_ 0	...	9_ 3	8_ 9
ఉస్మానాబాదు	7_ 11	...	...	10_ 3	12_ 8	12_ 4	...	...	12_ 13	8_ 11
రాయచూరు	6_ 2	14_ 8	15_ 4	7_ 9	12_ 9	12_ 8	...	...	7_ 8	7_ 8
బీదరు	8_ 9	10_ 0	14_ 0	10_ 6	13_ 5	14_ 1	...	...	11_ 7	8_ 6

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ శ్రావణ బ॥ ౧౩

గురువారము

ప్రభుత్వపు క్రిందిఉద్యోగుల

జీతములు

నౌకరీలను నియమించు విషయమున ప్రభుత్వమువారేర్పరచు జీతములు, నౌకరీల క్షేమమును కాపాడుటకై వారుచేయు సౌకర్యములు, వారుజూపు శ్రద్ధ ఇవియన్నియు రాష్ట్రమునందు ఇతరసంస్థలు తమనౌకరీలకు ఏర్పాటుచేయు జీతముల మొత్తములను నిర్ణయించుటలో కొంతవరకు పనిచేయుచున్నవి ప్రభుత్వమునుకూడ ఒకగొప్ప పారిశ్రామికసంస్థగ భావించవచ్చును అది దేశమందు ఇతరయే పారిశ్రామిక సంస్థకంటెగూడ ఎక్కువ నౌకరీలను నియోజించుచున్నది ఇట్టి సందర్భములో ప్రభుత్వమువారే పైయుద్యోగులకు అత్యధికములైన జీతములిచ్చుచు క్రిందియుద్యోగులకు వారి కష్టమునకు దగినంతమాత్రమైన జీతముల నీయనిచో, ఇతర సంస్థల నౌకరీలగతిని గూర్చి యేమనిజెప్పవలెను? యథారాజా తథా ప్రజా' అనికదా చిరకాలానుభవసిద్ధనచనము

ఇపుడు బ్రిటిషు ఇండియా ప్రభుత్వములోనేమి, అనేకసంస్థానప్రభుత్వములలోనేమి హాయిగా చేవ్రాలుపనిమాత్ర మేగల పెద్దఅధికారుల జీతములు అపరిమితమైనంత హెచ్చుగానుండ' పగలనక రాత్రియనక శ్రమపడుక్రిందియుద్యోగస్థులజీతములు వారిపనికిచాల నంతతక్కువగా నుండుట కానబడుచున్నది మొన్న మొన్ననే, రైట్ ఆనబిల్ వి యస్ శ్రీనివాస శాస్త్రిగారు బెంగుళూరులో పార్టుహ్యాండు విలేఖకులసంఘముయొక్క సాంవత్సరిక సమావేశమున అధ్యక్షత వహించి చెప్పిరి గదా,

"ప్రభుత్వోద్యోగములలో పైమెట్టుఅధికారుల జీతములు మితిమీరినంత హెచ్చుగానున్నవి క్రిందిమెట్టు ఉద్యోగుల జీతములు వారుచేయు పనికి ఎంతమాత్రము తగినవిగ లేవు. ప్రజలనుండి వసూలుచేయబడిన ద్రవ్యము ఏరాష్ట్రములోగాని న్యాయముగ పంచిపెట్ట బడవలెను"

నిజము! ప్రభుత్వమునకును తక్కిన పారిశ్రామిక సంస్థలకును భేదము న్యాయముగ దానిలోనేగదా వచ్చునది ప్రభుత్వమువారు ఏ రాష్ట్రములో ధనికదరిద్ర భేదమును చాలవరకు తగ్గించుట న్యాయము ఖాస్గీపారిశ్రామిక సంస్థలు ఏదేని యొక యుపాయముచేత స్వలాభమును వృద్ధిచేసికొనజూచును ప్రభుత్వము అట్లుగాక ప్రజలక్షేమమునే పాటింపవలెను అతిదరిద్రులసంఖ్య ఎక్కువగ నన్నంతకాలము సంఘమునందు శాంతి యుండజాలదు

మనరాష్ట్రమున దయామయులగు మన్నవ ప్రభుత్వమువారి క్రిందిగుమాస్తాలమీద కొంతదయతోనే జీతములను నిర్ణయించియున్నారు, కాని పైయధికారుల జీతములు మాత్రము అమితముగా నున్నవనుటకు సందేహములేదు వాటేని న్యాయానుసారము తగ్గించి ప్రజోపయోగకరములగు అత్యవసరకార్యములకు అమిగులుద్రవ్యము నుపయోగించుట మంచిదిగదా!

మోటారు హారనుల విషయమున నియమము

నవనాగరికతయొక్క అభివృద్ధిలో మోటరుల సంఖ్య చాల ఎక్కువగుచున్నది ప్రపంచమందలి నగరములలో మొట్టమొదట గణింపబడునది యగు లండను నగరము విపరీతమైన వృద్ధిగాంచినది మోటరులా నగరమున రాత్రివేళలగూడ హారనులను శబ్దముచేయించుచు సంచరించుటచే జనులకు సుఖనిద్రాభంగము కలుగుచున్నదని తలచి ఈమధ్య రాకపోకలశాఖా మంత్రిగారు రాత్రి ౧౧ గంటలనుంచి ఉదయము ౭ గంటలవేళవరకు మోటరుడ్రైవర్లు హారనులను శబ్దముచేయించకూడదనియు,అట్లుచేయించినచో శిక్షాపాత్రులగుదురనియు ఆజ్ఞాపించిరి ఈ ఆజ్ఞవల్ల కొద్దిరోజులలోనే లండను నగరపౌరులందరు సుఖనిద్ర ననుభవించుచు బ్రిటిషు దేశమునందంతటను ఇట్టి ఆజ్ఞనే అమలులో నుంచవలసినదని రాకపోకలశాఖామంత్రికి లేఖలను పంపుచున్నారట

ఇపుడు మననగరములో కొన్ని మోటరులు చెవులు గింగురు మనుపించు క్రొత్త హారనులను ఉపయోగించుచున్నవి ఈ హారనులు చేయునట్టి శబ్దము ఆరోగ్యమునకు భంగకరము లండనులోనే ఒక వైద్యశాస్త్రప్రవీణుడు పరిశోధకుడు, నగరములో అజీర్ణవ్యాధులు ఎక్కువగనుండుటకు మోటరులవల్ల నిరంతరము శబ్దము నుండుట ఒక కారణమనెను ఈధ్వనులు మిక్కుటముగానున్నపుడు భోజనమును త్వరగా జీర్ణముకాకుండ ఆటంకపరచునట సామాన్యశబ్దములే యిట్టివిగానుండ, చురుకైనశబ్దము మాట చెప్పవలయునా?

ఇంకొక మరియొక యంశము మన మహమ్మదీయ సోదరులు ప్రార్థనసమయములో వారిని చెదరకొట్టుధ్వనియేదియు వినపడరాదనియే గదా మసీదులయెదుట వాద్యములు మ్రోయించరాదు అనునది మన నగరములో అనేక మసీదుల ముందు చెవులు తూట్లుపడునట్లుచేయు క్రొత్త హారనుల ఘోషకు మన మహమ్మదీయసోదరులే మనుగొనుచుందురో తెలియదు గాని అట్టిధ్వనిని ప్రార్థన సమయమునందు ఏకాగ్రతను చెడగొట్టునని మేము తలంచెదము.

అండనువంటి నగరము పౌరుల క్షేమరక్షణమునకై రాకపోకల విషయమున నిర్బంధముల నేర్పరచుచుండ మన నగరములో ప్రభుత్వమువారు పైనసూచింపబడిన అసౌఖ్యములను తీసివేయుటకై క్రొత్తరకపు చురుకుశబ్దము (Shrill Sound)నిచ్చు హారనులను ఉపయోగించరాదని యాజ్ఞచేయుటకు యేల సందేహించవలెను?

భారతదేశపు వ్యవసాయము

(వి ఎస్ రామచంద్రరావు)

(౧)

ఏదేని దేశముయొక్క ఆర్థిక బలము అనేకమైన ప్రాథమిక పరిశ్రమలకుగల యవకాశములను బట్టియుండును యీ ప్రాథమిక పరిశ్రమలన్నింటి యందును వ్యవసాయమే మిగుల పురాతనమును ముఖ్యమునై యున్నది ఏదేశముయొక్క భూమాతృత్వమును కూడ పంటను బట్టి విచారించినను, జీవింపు జనసంఖ్యను బట్టి విచారించినను వ్యవసాయమే ముఖ్య పరిశ్రమగానున్నది ఇక భారతదేశమున వ్యవసాయము ముఖ్యాతిముఖ్యమగు పరిశ్రమమైయున్నది భారతదేశపు వ్యవసాయక ప్రజలకు సంబంధించినయంకెలు యీపరిశ్రమకుగల ప్రాముఖ్యతను తగుతీరు సూచించుటలేదు నేరుగ వ్యవసాయమే ఆధారముగాగల ౨౩ కోట్లుగాక మరిరెండుకోట్లజనులు యీవృత్తికే సంబంధించిన కర్మకారులుగను చిన్న చేరగాండ్రుగ మున్నారు జనాభాలెక్కలందు వృత్తి సరిగ సూచింపబడని ఆశేష జనులను ఏదోవిధముగ వ్యవసాయమునకు సంబంధించినవారుగనే మన మెంచవచ్చును యీరీతిగ మొత్తము జనసంఖ్యయందు ప్రతిశతం ౭౦ మందికి వ్యవసాయమే జీవనాధారముగ నున్నది వ్యవసాయేతర వృత్తులకు జెందిన మిగిలిన ప్రతిశతం ౩౦ లో ప్రతిశతి ౭ గురు వర్తక వాణిజ్యములందున్నారు వీరికిని విశేషముగ వ్యవసాయాభివృద్ధియే పంటయే ఆధారము ఇట్లు జనసంఖ్యయందలి అధిక సంఖ్యాకులకీ వృత్తియే యాధారము గనుక మనదేశమున వ్యవసాయమునకు జాతీయముగ గొప్ప ప్రాముఖ్యతగలదని చెప్పవచ్చును.

వ్యవసాయ పరిశ్రమకు సంబంధించిన యంకెలు

యీదేశపు మొత్తము వైశాల్యమగు ౭౨౦౦ లక్షల యకరములలో ౩౩౩౪ లక్షల యకరములుమాత్రము వ్యవసాయ యోగ్యముగనున్నవి మిగిలినవి అడవులు బురదనేలలు గుట్టలు రోడ్లు బీడుభూములు నైయున్నవి ఈ ౩౩౩౪ లక్షలలో ౨౨౮౫ లక్షల యకరములు మాత్రము, అనగ మొత్తము వైశాల్యములో ప్రతిశతి ౩౪ను సాగుకాదగిన భూమిలో ప్రతిశతి ౫౩ను సరిగ సాగుచేయబడుచున్నది సాగుకాదగిన యీభూమిలోని తక్కిన ప్రతిశతి ౪౭ను వ్యర్థముగ చీడగ వదలివేయబడుచున్నది దీనివలన ఇంకను యెక్కువ భూమి సేద్యము చేయుటకు అవకాశములున్నట్లు మనకు దోచును కాని రాష్ట్రములవారీగా పరీక్షించినయెడల నింకొన్ని యిబ్బందులు బోధయగును ఒక్క మద్రాసులోనిట్టి ౭౦౦ లక్షల యకరముల భూమియున్నది ఇంతభూమి సేద్యముచేయుట కవకాశమును కార్మికజనములు లేనందునను ఖర్చులు భరింపలేక తమభూమిని సాగుచేయుట కిష్టపడరు గనుకను యీభూమి యింతవరకు సేద్యమగు సూచనలు గాన్పించవు ఇవర లక్షల యకరముల భూమి అస్సాములోనున్నది కొంతకాలము గడచిన నచ్చటి కికొత్తనివి యిబ్బందులవలన సేద్యముకాని సంయుక్త రాష్ట్రములు బేరారు యుక్తము మధ్యరాష్ట్రము, బొంబాయిలందు క్రమముగ ౨౩౪, ౧౯౯ ౧౬౯ ౧౦౫ లక్షల యకరముల సేద్యముగాని భూమియున్నది సింధు దేశములోని సుక్కూరు జలాధారమువలన నచ్చట మరికొంత భూమి సేద్యమగుట కవకాశమున్నది కాని మిగిలిన రాష్ట్రములలో జలాధారము అంతగ లేకపోవుటచేతను నిర్మాణమున కవకాశములున్నను అవి అమిత వ్యయ సాధ్యములగుటచేతను ఇంతకంటెను యెన్నదగిన అభివృద్ధికి సూచనలగుపడవు

అందువలన వైశాల్యము నెక్కువచేయుటకంటెను ప్రశస్తమగు వ్యవసాయిక పద్ధతులనవలంబించి, ఒక యకరమునందలి పంటనుపంట నెక్కువచేయుటకు ప్రయత్నించుటయే ఉత్తమోత్తమమైన పద్ధతిగ తోచుచున్నది యీవిధమగు యభివృద్ధికి మనదేశమున నెట్టి యవకాశములున్నవిము, ఒక యకరమునందలి పంటలు యుందితర దేశములన్నిటికంటెను, మనకెంతగ తక్కువయున్నదియును, యీక్రింది యంకెలవలన దెలియుచున్నది

దేశము	గోధుమ	బార్లీ	మొక్కజొన్న	వరి	ప్రత్తి	అవిసె
యునైటెడ్ కింగ్డం	౧౮౬౧	౧౫౫౦	...	...	...	...
ఫ్రాన్సు	౧౧౮౫	౧౦౧౫	౮౩౨	౫౩౪	...	౪౨౯
ఇటలీ	౯౦౦	౭౭౫	౧౩౫౪	౩౫౦౦	...	౪౪౭
అమెరికా సంయుక్త రాష్ట్రములు	౭౭౫	౧౦౭౭	౧౬౮౪	౧౭౫౫	౧౫౧	౩౩౦
కనడా	౭౪౩	౧౦౭౭	౩౦౪౬	...	...	౩౨౧
ఆస్ట్రేలియా	౭౭౫	౮౮౨	౧౪౨౫	...	...	౩౪౭
జపాను	౧౩౧౮	౧౪౯౭	౧౪౮౩	౩౨౩౨	౩౪౭	౪౦౧
ఈజిప్టు	౧౪౯౬	౧౪౨౧	౨౦౧౩	౨౬౧౦	...	౧౦౩౩
బ్రిటిషు భారతదేశము	౬౭౭	౯౯౪	౧౧౬౩	౧౩౩౬	౮౯	౨౫౫

	పొగాకు	జనుము
జపాను	౬౪౦	౧౭౭౯
బ్రిటిషు భారతదేశము	౫౧౮	౧౦౭౭

ఈ యంకెలు వివిధదేశములయందలి సగటుపంట యొక్క తారతమ్య పరిమాణమును దెలుపుచున్నవి.

ఇకనిదేశమున బండింపబడు పంటల ప్రాధాన్యమును బట్టి విచారించినయెడల, ౨౦౭౫ లక్షల యకరములందు అనగ, సర్వమగు భూమియందలి ప్రతిశత ౮౧.౨లో ఆహార యోగ్యములగు పంటలును, ప్రతిశత ౭ ౪లో ఆహారేతరముల గు పంటలను స్వారించు ప్రతిశత ౮.౨ యందునూ నేగింజలు బండింపబడుచున్నవి వీనికి వివరములు దిగువ నుదహరింపబడినవి.

వైశాల్యము లక్షల యకరములలో ౧౯౨౭-౨౮-౧౯౨౮-౨౯) వరి ౭౯౬ సజ్జలు ౧౪౧ రాగి ౩౯ అవిసె ౨౨ జొన్న ౨౧ పశువుల మేతగా వేయుసెనగలు చెరకు ౩౦ గోధుమ ౨౪౬ బార్లీ ౬౨ నువ్వులు ౫ పొగాకు ౧౧ ప్రత్తి ౧౪౯ మొక్కజొన్న ౫౯ జనుము ౩౩ ఇతరములు ౪౩౮

భారతదేశము ప్రపంచముయొక్క మొత్తము వరిపంటలో, ప్రతిశత ౪౦ పండించుచు, వరిపంటబండించు దేశములందు మిగుల ముఖ్యమైనదిగనున్నది గోధుమపంటయందు మూడవస్థానమునను న్నది చైనాతరువాత తేయాకుపంటయందు దేశమున ప్రాముఖ్యతగలదై, ప్రపంచముయొక్క జనుము పంటనంతయు దానేసుత్తిగొన్నది అయినప్పటికి ఒక్కయకరమునందు బండు సగటుపంటయందు అన్ని దేశములకంటెను వెనుకబడియుండుట మనము జూచియున్నాము భారతదేశపు వ్యవసాయముయొక్క కుశలవిహీనతకుగల కారణములను దిగువ నుదహరించిన ముఖ్యశీర్షికల క్రింద విభజింపవచ్చును

౧ అంతర్విభజనము, భూమి యేకఖండముగ నుండక పోవుట.

౨ సాగు, గానికావశ్యకమగు సాంకేతిక పరిజ్ఞానము

౩ నిపుణతదెలియని కార్మికులు.

౪ అవసరములకు చాలినపెట్టుబడి, లేకపెట్టుబడి పొమ్ము వడ్డీపైన

౫ వ్యవసాయిక యుణభారము,

౬ సాంఘిక, మతాచారములు

౭ పంటకు లాభదాయకముగ విక్రయించు విక్రయసంఘములు లేకపోవుట

౮ వ్యవసాయాభివృద్ధికొరకు జాతీయ విధానము లేకపోవుట

ఈశీర్షికలందొక్కొక్కదానిని గురించియు, ప్రత్యేకముగ జర్చించెదము

అంతర్విభజనము

వ్యవసాయము లాభకరముగ నుండుటకు సేద్యకునకుభూమి కనిష్ఠమొకని యమితమగు కనిష్ఠ పరిమాణముగలదై యుండుటవసరము ఇది మనల రెండువిధముల దృష్టిపథమునగలిగియుండవలెను. రైతుయొక్కయు, అతని కుటుంబముయొక్కయు పోషణకు పరిపోవుపంట నియాగలుగుట మొదటిది ఒక జత ఎద్దులకు దానికగునాగండ్లు ముఖ్యగుపనిముట్లను పొనకాశముగవాడుట కమసైయుండుట రెండవది భూముల పారముపుట్టినయు, పెరుచేసినపుట్టినయు, పెట్టుబడి, ఖటివసకుపుట్టినయు, ఈకనిష్ఠపరిమాణము ౧౫ నుండి ౪౦ యకరములుగ నిర్ణయించబడినది, లాభదాయకమగు వ్యవసాయపరిశ్రమ కిట్టి భూఖండములు మూలాధారములు నుదృష్టితో జూచినయెడల, మనదేశమున సేద్యమగు భూఖండములు విస్తీర్ణ మెంతమాత్రమును దృష్టిగలిగియుండవనిగాలేదు ఉదాహరణముగ, బొంబాయి రాజధానిలోని మొత్తము ౨౧,౭౭,౯౨ పట్టాలలో, ౧౬,౩౭,౧౩౫ పట్టాలు అనగ ప్రతిశత పట్టాలు ౧౫ యకరములకంటె దక్కువవిస్తీర్ణముగలవిగా నున్నవి ఇవి వీనియందలి ౧౦, ౧౩, ౪౬౫ పట్టాలవిస్తీర్ణము ౫ యకరముల కంటెను దక్కువ. దిగువ నియమించిన ౧౯౨౧-౨౨ సం.పు యంకెలీయంశమును బలపరచుచున్నవి.

ప్రతియొక రైతునకు సాగగు సగటు యకరములు

బొంబాయి	౧౨.౨	మద్రాసు	౪.౯
పంజాబు	౯.౨	బెంగాలు	౩.౧
సి. పి. బెరారు	౮.౫	బహారు,ఒరిస్సా	౩.౧
బర్మా	౫.౬	అస్సాము	౩.౦
సంయుక్తరాష్ట్రములు	౨.౫		

పైన చేర్కొనిన విషయములనుబట్టి విచారించినయెడల్లి, మన దేశమందు ఒక యకరమున బండు సగటుపంట మిగులహీనమై యుండుట, అంత ఆశ్చర్యము గలిగించునా అంతర్విభజనము వలననే ఇన్ని నష్టములుండ, ఉన్న భూమియంతయు నొక్కచోట నుండకపోవుట రైతుకు మరింతనష్టకారిగ నున్నది అసలు భూమియే కొద్ది, అదియు గ్రామముయొక్క వివిధభాగములందు చిన్నచిన్న ఖండములుగ జెదరియుండుట ఇట్లుండుటవలన రైతుయొక్క పాటు యెంతవష్టమగునో, కాలహరణము, ధనవ్యయ మెంతయగునో మన మూహించగలము రైతుకు యిట్టి పరిస్థితులవలన, తగినంత పెంటబెట్టించి భూమిని బాగుచేసుకొనుటకును, లాభకరముగ రైతులనే సాగుచేయుటకును బొత్తిగ నవకాశములు లేకపోవుచున్నవి మనదేశమున మొత్తముమీద నిట్టి చిన్నరైతులే విశేషముగ నున్నారు.

మిగుల నష్టదాయకమగు, ఈ యంతర్విభజనమునగల కారణములేవన,

౧ వెతెపనులు నశించి, యంత్రనిర్మితములగు చవుకవస్తువుల నాముక యెక్కువగుటచే, జనుల వృత్తులయందలి స్థిరత్వము నశించుట

౨ అననుకూల పరిస్థితులందును, జనులు భూమినే యెక్కువగ నపేక్షించుట

౩ హిందువుల వారసత్వపు పద్ధతుల అమలయందు

౪, ప్రజలు స్వయముగ నంతర్విభజనము యొక్కయు, భూమి అనేకఖండములుగ చెదరియుండుట యొక్కయు నష్టములను గుర్తింపకపోవుట

విశ్వవ్యాప్తి వ్యవసాయానుకూలమగు శాసనవిర్మాణము పరస్పరసహకారోద్యమవలన నియుక్తులు [illegible] తోడ్పడుచున్న కొన్ని ఇతరములన [illegible] మాత్రమగును [illegible]

లున్నారదికి చికిత్సగా శాశ్వతమేము పొద్యమై వంక్ర్వరకగము, విశేషముగను పశ్చిమాపికమైనయెడల, జనులు బిన్నవృత్తులనవలంబించుట కవకాశము లెక్కువగును, వారి సగటు సంపాదనా సామర్థ్యము నెక్కువగును, సర్వసామాన్యముగు భారతదేశప్రజల దారిద్ర్య నివారణ కవకాశమగునే, మనకిందుకు యోగాద్యోతి గాన్పించుచున్నది,

సాగు; అందుల కావశ్యకమగు సాంకేతిక పరిజ్ఞానము

భారతదేశపు రైతుల వ్యవసాయ పద్ధతులు తరతరముగ ప్రబలించిపడినవి ఇటీవల మన వ్యవసాయము క్షీణించుట విజ్ఞానహీనతచేగాక, మిగుల నావశ్యకములగు సౌకర్యములు లేకపోవుట చేతనై యున్నది విదేశములందు సామాన్యముగ వాడబడు రాసాయనికపు కృత్రిమపు యెరువుల వాడుట నటుంచనిచ్చి, మనరైతులు పశువుల యెరువును సైతము సరిపడ తమ పొలములకు వేయలేకున్నారు, అమూల్యమగు గానుగపిండి విదేశముల కగుమతి చేయబడుచున్నది భూమిని దొలుకగదున్నుట అవలేదు ఇక మన పశువుల స్థితి చెప్పనక్కరలేదు మనదేశమున పాడి బొత్తిగ క్షీణించిపోయినది పొలముల చుట్టు కంచెవేసియు, ఉపరితల నిర్ణయమున కేర్పాట్లునేసియు, భూమిస్థితిని బాగుపరచుకొనుట మనరైతులెరుగరు ఈ విషయమంతయు విచారించిమూచిన, భారతదేశము క్రమముగ క్షయమానలాభముల సూత్రము క్రిందకు రానారంభించినదేమో యని సందియము గలుగుచున్నది

నిపుణతదెలియని కార్మికులు

భారతదేశపు కార్మికులు చేతగాని వారుగాని, సోమరులుగాని కారు కొని రెండుపరస్పర విరుద్ధములగు విషయములనుమనము గమనింపవలసి యున్నది అదేమన, కార్మిక జనము అవసరమునకు మించియుండుటయు, తగినంత లేకపోవుటయు పాటకప్రజనము తగినంతలభించకుండుట ఆయాప్రదేశముల స్థానిక సమస్యయై యున్నది వ్యవసాయపు కూలికులపల్పమై యుండుట దీని మొదటి కారణము కొద్ది పాటి రైతులిచ్చుక అనగుడున లభించగనే, స్వయముగ కతమభూమి దాని సేద్యమునకు, జీత గాండ్రనేర్పరుపదలచుట రెండవకారణము ఈవిధ్యాల విశేషముగ గుజరాతుదేశమున గాన్పించుచున్నది

అవసరములకు మించియున్న పాటకప్రజనమే మనదేశమున ఆందోళనకు కారణముగనున్నది పరిమితమగుచున్న జనసంఖ్య మన ప్రధానసమస్యయందీది అంతగ్యాకము, ఇతర వృత్తుల అవలంబనమున కవకాశములు లేకపోవుటచే, జనులు యొక్కుతొక్కుడుగ వ్యవసాయమునకే మూగుచున్నారు ఫలితమేమన, వ్యవసాయ పరిశ్రమ సాధారణముగ పోషించగలుగు సంఖ్యకంటె నెక్కువజనము దానిపైనాధారపడియుండుటచే, పరిశ్రమకొరకు లాభము లేకపోవ నవనాయము లయ్యోతోప్పడుకన్న క్షీణించిపోవుచున్నది దేశమునకున్నైనా

మోహనగానము ! ముద్దులొలుకు ఫోటోగ్రాఫీ ! !

మిమ్ము నిట్టూర్పులు గొలుపు దుస్తులు, సెట్టింగులు,

నిర్దుష్టమగు రికార్డింగు ! నేర్పైన నటులోకము ! !

నాపత్రి చిత్రమున మిమ్ము ముగ్ధుల గావించిన

మిస్ రామతిలకం,

రాజరత్నం

శ్రీనివాస

మాధవపెద్ది వెంకట్రామయ్య,

మాస్టరు కల్యాణి

శ్రీల్లూరు నాగరాజరావుగార్లు

వేల్ పిక్చర్సువారి

సీతాకల్యాణము

నటించుచున్నారు.

ఇంతవరకిట్టి విలక్షణమగు తెలుగుటాకి తీయబడలేదు. మీనగరమున

త్వరలో వెలువడు తేదీని నిరీక్షింపుడు !

వేల్ పిక్చర్సు లిమిటెడ్

తేనాంపేట, మద్రాసు

సంకల్పించె [illegible] ప్రోత్సహించి, [illegible] వనముల [illegible] కల్పించుటకును, ప్రభుత్వమునకు [illegible] సర్వశక్తి నిస్సంశయముగ [illegible] కార్యక్రమములు [illegible].

[illegible] గురించి [illegible] చర్చించెదము.

[ప్రొ॥ [illegible] అంగ్లము నుండి, [illegible] కృతజ్ఞతా వందనములతో]

ఆంధ్ర బాలికా పాఠశాల, గొల్లకిడికి, హైదరాబాద

ఉదారుల విరాళములు

(౧) విద్యార్థి మాసములకు శ్రీయుత యం. వెంకటస్వామి వకీలు గొల్లకిడికిగారు తమ కుమారుని వివాహసందర్భమున రు (౧౫) వెండి గడియారము (౨) శ్రీయుత డాక్టర్ వెంకటస్వామి, [illegible] గారు సహాయముగా రు ౨౫ విరాళము పాఠశాలకు దయచేసిరి. వీరియెడ [illegible] కృతజ్ఞతా ప్రకంపార్థము.

ఇట్లు

వ ౩౦. మేహార్ } [illegible]
ప ౧౩౪౩ ఫస్లీ }

సర్ అక్బర్ హైదరీగారి ప్రయాణము

సర్ అక్బర్ హైదరీ నవాబ్ హైదరనవాజ్ జంగు బహదరుగారు ౧౯౩౪ సెప్టెంబరు ౬ వ తేదీనాడు సాయంకాలము ౫ గం. ౪౫ ని. లకు బేగంపేటలో విమానముపై [illegible]

[illegible] విద్యాశాఖాధికారి అధ్యక్షత [illegible] ఆ ప్రభుత్వ వార్తాలయమునుండి తెలుపబడినది.



అంటి-మలేరియా గుళికల సర్టిఫికేటు

ఉ. ఘ ఉ. నిజాం రాష్ట్రీయ ఉస్మానియా విశ్వవిద్యాలయపు వ్యాకరణ, [illegible] శాఖ [illegible]

తారీఖు ౪ ఫర్వర్దీ ౧౩౪౩ ఫస్లీ.

[illegible]

అమీన్ సాహెబ్‌గారి అంటీ మలేరియా గుళికలను నేను స్వయముగా వాడి చూచినాను, వాయింటిలో కొందరికి వాడినాను. ఇట్లు నేను స్వయముగా పరీక్ష చేసి [illegible] [illegible] మలేరియా జ్వరమును పోగొట్టుటయందు [illegible] [illegible] [illegible] ఈ మాత్రలయొక్క గుణములలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలుగును.

దస్తఖతు/—ఎ. హసన్.

వ్యాకరణ [illegible] శాఖ ఉస్మానియా విశ్వ విద్యాలయము

హైదరాబాదు (దక్కను)

గోలకొండ కవుల సంచిక

దీపావళీ పుష్పము

మ. ఘ వ నిజాం ప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాంతము పూర్వకాలమునుండియు ఆంధ్రభాషామతల్లి విహారరంగస్థలమై యొప్పారుచున్నది. బమ్మెరపోతన, విద్యానాథుఁడు, పాల్కురికి సోమనాథుఁడు మొదలగు కవిసింహులు ఈ ప్రాంతమునందు వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామర కీర్తిఫలములను గడించిన మహనీయులు. ఇప్పటికిని సంస్కృతాంధ్రములందు విశేష పాండితీ ప్రభావసంపన్నులై, దివ్యప్రబంధరచనాధురంధరులై వెలసిన మహనీయులు ఈ ప్రాంతమునందు తండోపతండములుగ గలరు. కాని, వీరందరును పల్లెటూళ్ళ నివాసులు పత్రికాప్రచారమే లేని మారుమూలలనున్న వీరు తమ అభిరుచుల ననుసరించియు, తమ కానందము నభిలషించియు వాఙ్మయ కృషి సల్పుచుండుటయే కాని, అధునిక పద్ధతుల ననుసరించి ప్రచారము చేసికొనుటయు నెఱుఁగరు అందుచేత "నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులే శూన్యము" పండితులు లేరు, అని పలువురు భ్రమప్రమాదములకు లోనగుటలో నాశ్చర్యమేమి కలదు ? [ఇచ్చట ఆంధ్రకవులు శూన్యమను అభిప్రాయము నిటీవల నొక విద్యాధికుడు కడుసాహసముతో ప్రకటించెను. చూ గోలకొండ భావసంవత్సరాది సంచిక పుట ౨౬.]

గోలకొండపత్రిక ఆంధ్రులవిజ్ఞానమునకై కృషి సల్పుచున్నదను మా పత్రికాపాఠకులకు విదితమైన విషయము. మా యొక్క విలంబి విధోద్యమములకు తోడ్పడు చుండుటయే మా యాశయము. కావున నివురుగప్పిన నిప్పువలెనున్న ఇచ్చటి యాంధ్రకవుల పాండితీ విభవములను ప్రచారము చేయుటయు, బయటివారికీవిషయమునగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి "గోలకొండకవులసంచిక" యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేకసంపుటము వెలువరించుటకు నిశ్చయించుకొన్నాము. ఇది గోలకొండపత్రిక "దీపావళీపుష్పము" గా ప్రకటితము గాఁగలదు. నిజాంరాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితా విలాసములిందు ప్రకటింపఁబడును.

ఈ విషయమున దిగువ నిబంధనలను గమనించవలెను:—

౧. కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్రవాసియై యుండినటుల తెలుపుకొనవలయును.
౨. సంచికలో పద్యములు మాత్రమే ప్రకటింపఁబడును.
౩. ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచనగావింపవచ్చును.
౪. విషయము వర్ణనాంశమైనచో ౫ పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలెను.
౫. కవి రచించిన ముద్రితాముద్రిత గ్రంథముల పట్టి సీయవలయును. ముద్రిత గ్రంథముల ప్రతి కార్యాలయమునకు బంపిన స్వీకృతి ప్రకటింపబడును
౬. పద్యముల వెంటనే పంపవలెను. ఈ భాద్రపదానంతరము వచ్చినపద్యములు ప్రకటింపఁబడవు.
౭. ౧౩౦౦ ఫసలినుండి యుండు కవులను అధునికులనుగా నిర్ణయించినారము. కావున నెవ్వరైన ౧౩౦౦ ఫసలీ తరువాత గతించిన యెడల నా కవి బంధుమిత్రులు లభించియుండిన పద్యములను పంపగలరు.

మా యీ ప్రయత్నమునకు తమ మిత్రులగు కవులకు తెలిపి వారిని ప్రోత్సహింపవలయునని వారిని గోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్రకవులీ తరుణమునుపయోగించుకొని ఉత్సాహముతో తోడ్పడి మా ప్రయత్నమును ఫలప్రదము గావింపవలయునని ప్రార్థించుచున్నాము

నిజాంరాష్ట్రకవులు తమ వృత్తాంతమును వ్రాయుట చాలముఖ్యము. అయినను అనేకులు వ్రాయనందున దయచేసి తమపద్యములవెంట నీఫారమును పూర్తిచేసి పంపగలరు.

౧. పేరు
౨. జననము — వయస్సు
౩. నివాసము
౪. బిరుదులు — ఉద్యోగ
౫. కవి ముద్రిత గ్రంథములు
౬. అముద్రిత గ్రంథములు
౭. వంశ వృత్తాంతము [తమ పూర్వులలో కవులుండిన వారి వివరము]

జర్మనీ మారకపు నియమములు

ఇండియా ఎగుమతుల తగ్గుట

౮-౯-౧౯౩౬.—

జర్మనీదేశ ప్రభుత్వమువారి మారకపు విధానమందలి మార్పువల్ల ఆదేశమునకు యిండియానుండి పోవు ఎగుమతులు తగ్గినవి. అందువల్ల యిండియానుండి జర్మనీకి ఎగుమతులుచేయువారికి చాలకష్టము కలిగినది. కాబట్టి వారు ఆందోళిస్తున్నారు. ఈవిషయమై ఆగస్టు ౪వ తేదినాడు భారత శాసనసభలో ప్రశ్న నొకదానిని యడిగిన నియోగిగారు „మారక ప్రమార్పు జరిగినప్పుడు బ్రిటిషువారు జర్మనీతో వర్తకపు ఒడంబడిక యొకటి చేసికొనియుండిరిగదా. అప్పుడే యిండియా విషయమునగూడ ఒక ఒడంబడిక చేసికొనుటకు యత్నమేల గావింపబడలేదు? అని యడిగిరి అందుకు భారత ప్రభుత్వపు వాణిజ్యశాఖా మంత్రియగు భోరుగారు „మారక ప్రవిషయమై జర్మనీవారు విధించిన కొన్ని నియమములవల్ల భారతదేశ వాణిజ్యమునకు ఎంతనష్టము కలిగినది యిండియా ప్రభుత్వమువారికి తెలియదనియు, కొలది రోజులక్రిందట అందువిషయమై కొందరివద్దనుండి విజ్ఞాపనలురాగా నీలిగతుల విషయమై పూర్తి వివరములను తెలిసికొనుటకు ప్రభుత్వమువారు యత్నించుచున్నారనియు, అవి తెలియగనే సభవారికి తెలియపరచబడుననియు, జవాబిచ్చిరి నియోగిగారు జవాబు త్వరలో కావలెనని తొందరచేసిరి

ఈ సందర్భమున నేడే తెలియవచ్చిన దేమనగా చౌదరి కృష్ణగోపాల దత్తుగారు జర్మనీలో అధికారులకును ఇండియానుండి సరకులు దిగుమతిచేయువారికిని ఇండియా ఎగుమతిదారుల యిబ్బందులను తెలియబలచి వాటిని తప్పించుటకు ఏదైన నొకమార్గము నాలోచించుటకై సెప్టెంబరు ౬వ తేది బొంబాయిలో యస్ యస్ „విక్టోరియా" స్టీమరెక్కి యూరోపుకు పోవుచున్నారు.

నానాజాతి సమితికి సంస్థానము లిచ్చుద్రవ్యము ఎంత?

ఆగస్టు 30 వ తేదినాడు బ్రిటిషిండియా శాసనసభయగు అసెంబ్లీలో ఒకసభ్యుడు నానాజాతిసమితి ఖర్చులకు సంస్థానములు యిచ్చుద్రవ్యమును గూర్చి ప్రశ్నించిరి. దానిని ఇండియాదొరతనపు లామెంబరుగారు ప్రత్యుత్తర మొసంగుచు „సంస్థానములు ఫెడరేషనులో చేరనో బ్రిటిషుయిండియా ఎంత యివ్వవలెనో, సంస్థానములెంత యివ్వవలెనో పరిష్కరింపబడగలదు. ఇప్పుడిచ్చుచో సంస్థానములకు బ్రిటిషుయిండియావారును, బ్రిటిషుయిండియాకు సంస్థానములవారును ఋణపడవచ్చు మొత్తము లెన్నియోని యుండగలవు కావున ప్రస్తుతము సంస్థానములెంత యివ్వవలెనో నిర్ధారణ చేయుటకీలులేదు" అని చెప్పిరి.

మరికొంతకాలము విలింగ్డనుగారికి అధికారము

ప్రస్తుతము ఇండియాదేశమునకు వైస్రాయిగానున్న విలింగ్డను ప్రభువుగారు ఈమధ్య లండనుకు పోయియుండగా బ్రిటిషు మంత్రివర్గమువారు వారిని మరికొంతకాలము వైస్రాయిపదవి నిర్వహించవలసినదని కోరిరట కొందరుమంత్రులు వారు యిండియాకు బయలుదేరిపోవులోపలనే జవాబీయవలసినదని నిర్బంధించిరట విలింగ్డనుగారు ఆలోచించి చెప్పెదనని జవాబిచ్చిరట. ఇప్పుడు తెలియునదేమనగా నూతన రాజ్యాంగ సంస్కరణములను నిరాటంకముగా అమలు పరచుటకై విలింగ్డనుగారు ప్రస్తుతము ౭౦యేండ్ల వయస్సుగల్గి విశ్రాంతికాంక్షించుచున్నను మరిరెండేండ్లు వైస్రాయిగానే పనిచేయుటకు యిష్టపడుచున్నారట.

బ్రిటిషుమంత్రులు విలింగ్డను ప్రభువును వైస్రాయిగా నుండవలసినదని కోరుటలో నాశ్చర్యమేమి? ఈవిలింగ్డను అతి కఠినశాసనములను చేయించి పిరిపూర్వపు వైస్రాయియగు ఇర్విను కంటె కఠినచర్యలగైకొని భారతీయుల స్వాతంత్ర్యోద్యమమును అణచివేసి బ్రిటిషువారికి యిండియా రాజ్యమును దక్కించినవాడుగదా?

ప్రథమ కాశ్మీర శాసనసభ ఎన్నికలు

౮-౯-౧౯౩౬.

ఇది కాశ్మీరములోను జమ్ములోను అంతటను సెప్టెంబరు ౭వ తేది జరుగుచుండెననియు, ఇంతవరకు ౯ మంది ఎన్నుకొనబడిరనియు ఇంక ౧౮మంది ఎన్నుకొన బడవలసియుండ ౭౭మంది అభ్యర్థులుగలరనియు నేడు తెలియవచ్చినది.

ఆర్యసమాజీయులముందు ముసల్మానులు పారిపోవుట

ఈసెప్టెంబరు ౧వ తేదినాడు రాత్రి మదరాసులో (టి ప్లికేను)వీధిలో ఒక ముసల్మానుసభకు ౧౦౦౦౦ మంది హాజరైరి. సుమారు ౨౦౦౦గజముల దూరములో ఆర్యసమాజీయులు కొందరు సభచేసిరి. ఆసభలో హిందువులకును మహమ్మదీయులకును సంఘర్షణ జరుగగా ఆర్యసమాజీయులు కత్తులతో మహమ్మదీయులమీదబడి కొందరిని గాయపరచి అనేకులను తరిమివేసిరట, ఆర్యసామాజికులలో కొద్దిమందికి మాత్రమే చిన్న గాయములుమాత్రము తగిలెనట మహమ్మదీయులసభ మదరాసులో నుండు అనేక ముసల్మానుల సంఘముల సంయుక్త యాజమాన్యమున జరిగెను ఇటీవల మహమ్మదీయమత ప్రవక్తపై కొన్ని దూషణలుగల పుస్తకమొకటి ప్రకటింపబడి యుండెను. దానియెడ తమఆగ్రహమును దెల్పుటకై ముసల్మానుల సభ జరిగెను మహమ్మదీయులతరపున మదరాసు పోలీసు కమిషనరుకు ఆతమిళపుస్తకము నిషేధింపబడవలెనని విన్నవించబడగా కమిషనరు అందుకు సమ్మతించెనని ముసల్మాను సభాధ్యక్షుడు సభలో తెలియపరచెను.

తక్కువపనికి ఎక్కువ జీతములు

ఎక్కువపనికి తక్కువ జీతములు

క్రింది ఉద్యోగులపై శ్రీనివాస శాస్త్రిగారిదయ

బెంగుళూరులో ఈమధ్య మైసూర్యాంక విలేఖరుల (సంక్షిప్త లేఖకుల) సంఘముయొక్క సాంవత్సరిక సభకు అధ్యక్షతవహించి ఉపన్యసించుచు శ్రీనివాసశాస్త్రిగారు „ప్రభుత్వోద్యోగములలో పైమెట్టు అధికారుల జీతములు మితిమీరినంత హెచ్చుగానున్నవి క్రిందిమెట్టు ఉద్యోగుల జీతమువారు చేయుపనికి ఎంతమాత్రము చాలినవిగలేవు ప్రజలనుండి వసూలుచేయబడిన ద్రవ్యము ఏరాష్ట్రములోగాని, న్యాయముగ తగినట్లు పంచబడవలయును" అను అర్థము వచ్చునట్లు ఉపన్యసించిరి. ముగింపున వారిట్లుచెప్పిరి „పరిపాలన యంత్రమా నిరాటంకముగ పనిచేయవలయునని అది తక్కువజీతము గైకొను క్రింది ఉద్యోగులకు అత్యధికములైన మొత్తములు జీతము లీయబడుచున్నవి క్రింది యుద్యోగులంత మరద్రష్టులేరు ఇది ప్రతిష్ఠనిచ్చు సంపకముగాదు. అంతేగాక యిది ఉపద్రవకరమగు ఏర్పాటు క్రిందిఉద్యోగుల జీతములు వారి కష్టమునకు తగినట్లు ఉండునట్లు ప్రభుత్వమువారు గమనించెదరని నే కాంక్షించుచున్నాను

చేతినేత అభివృద్ధికి యిండియా ప్రభుత్వమువారి ద్రవ్య సహాయము

ఆగస్టు ౩౧వ తేదినాడు ఆర్థికస్థాయిసంఘమువారు ఢిల్లీలో బ్రాడ్ కాస్టింగు స్టేషను నొకదానిని సుమారు లక్ష రూపాయలతో స్థాపించుటకు ఆమోదించిరి. దీనివల్ల మంచి అనుభవమువచ్చినచో ఇతర ప్రదేశములకుగూడ ఈ సర్వీసు స్థిర్పాటు చేయబడును

పరిశ్రమల సంబంధములగు వార్తలకొఱకును, పరిశోధనకొఱకును కేంద్ర సంస్థనొకదానిని స్థాపించుటకుగూడ అంగీకారము తెలుపగబడెను ఖర్చు ఈ ఆర్థిక సంవత్సరమునకు రూ ౨౬౦౦౦ లు

తర్వాత చేతినేత పరిశ్రమయొక్క అభివృద్ధికి ద్రవ్యసహాయముచేయు విధానము ఆమోదింపబడెను దీని ప్రకారము మొదటి సంవత్సరములో యిండియా ప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వము కీవిధము ద్రవ్యసహాయము చేసెదరు ఇవ్వదలచుకొన్న మొత్తము ద్రవ్యములో సగముభాగము ఆయా రాష్ట్రములలో చేతిమగ్గముల పరిశ్రమలో ఉపయోగింపబడు ప్రతి తూకము లెక్కలనుబట్టి పంచబడును రెండవ సగము ఆయా రాష్ట్ర ప్రభుత్వములు చేతిమగ్గముల నేత పరిశ్రమయొక్క అభివృద్ధికై చేయు ఖర్చునుబట్టి పంచబడును. ఇండియా ప్రభుత్వమువారిట్లు పంచు మొత్తములో నూటికి ౫ వంతున అత్యవసర ఖర్చులకైనను యుండాలోచించ నివిచ్చుచో దానికి వినియోగించబడును ఈ విధానము ౫ యేండ్లవరకు జరుగును రాష్ట్రప్రభుత్వములు ఈ సహాయమునొందిన ద్రవ్యమును భూములకుగాని యిండ్లకుగాని ఖర్చుచేయరాదు

తిరువాన్కూరు ధంగసేరినిచ్చుట

ఈ మధ్య కొన్ని సందేశ సంస్థానములకు ప్రస్తుతము బ్రిటిషుయిండియాలో చేరియుండు ప్రాంతముల నొసంగుటకు బ్రిటిషుప్రభుత్వమువారు ఆమోదించుట ఒకవిచిత్రముగానున్నది దీనికి మొదలు నవ హైద్రాబాదు ప్రభుత్వమునకు రసిడెన్సి అను భాగమునొసగుట తర్వాత దేవాప్రభుత్వమునకుగూడ ఒకప్రాంత మొసగబడినట్లు తెలుపబడియుండెను మైసూరు ప్రభుత్వమువారు మొదటినుండి బెంగుళూరు సివిలుమిలిటరీ స్టేషను యిచ్చివేయవలసినదని కోరుచున్నారు. కాని బెంగుళూరులో విశేషముగనుండు యూరపియులు సంస్థానప్రభుత్వముక్రిందికి వచ్చుటకు సమ్మతించక పట్టుదలతో నిరాకరించుచుండుటవలన బ్రిటిషుప్రభుత్వమువారు యింతవరకు ఆ విషయమై రాయబారముల మధ్యలోనే యుండవలసి వచ్చినదేమో. ఇప్పుడు తిరువాన్కూరు ప్రభుత్వమునకు ప్రస్తుతము తిరునెల్వేలి జిల్లాలో నొకభాగమగు ధంచసేరి అను భాగమును యిచ్చివేయువిషయమై ఇండియాప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని ఆగస్టు ౩౧ వ తేదినాడు భారతశాసనసభలో అడుగబడిన ఒక ప్రశ్నకు ప్రభుత్వపక్షమున జవాబీయబడెను



దొరకుచోట్లు.—

1 శ్రీరామ స్టోర్సు సుల్తానుబజారు కోఠీ
2 గుజరాతు స్టోర్సు, సుల్తానుబజారు, కోఠీ
3. యస్, మొయినుద్దీన్ అండుకో, సుల్తానుబజారు, కోఠీ
4. వి. బాలగోవిందదాసుఅండుకో, రసిడెన్సి, కోఠీ మొదలగా

నిరుద్యోగుల సహాయమునకై
జం. కా. ప్రభుత్వమువారి సన్నాహము

సెనిటూరు, ఆగస్టు ౩౧—

విద్యావంతులలో నిరుద్యోగుల సమస్యను నివారించుటకు గాను ప్రభుత్వము జమీనులను భూములలో కొంతభాగము పంటభూములకై వినియోగింప నిశ్చయించిరి. ౧౦ మంది యువకులకై సంస్థ యేర్పాటుచేయ సంకల్పించిరి. ౩ సం॥ ల వరకు అన్నివిధముల సౌకర్యములు చేయబడును. ఒక్కొక్కరికి ౧౦ ఎకరములు లీజుకు ఇవ్వబడును. మిగిలిన ౩ సం॥ ౫౦ ఎకరములు సాగు చేసి కృషిపల్లి వచ్చిన ఆదాయమును పంచుకొనవలెను.

యం యస్. ఆర్. నాగపూరు హైకోర్టులో న్యాయవాదవృత్తి నవలంబించుటకుగాను న్యాయమూర్తులు అనుమతినొసంగిరి, సత్యాగ్రహోద్యమమున పాల్గొనినందులకు శిక్షించబడి యుండినందున ఈ అనుమతి ఆవశ్యకమైనది.

డిల్లీ పురపాలక సంఘము

హరిజనులకు వసతుల నేర్పరచుట

డిల్లీ, ఆగస్టు ౩౧—

రు ౫౦,౦౦౦ ఖర్చుపెట్టి, హరిజనులకు ౧౫౦ వసతుల నేర్పాటుచేయుటకు డిల్లీ పురపాలక సంఘమువారు నేటి సమావేశమున ఆమోదించిరి

అసెంబ్లీ అభ్యర్థిగా నిలుచుటకు
సరిహద్దుగాంధి నిరాకరించుట

సరిహద్దురాష్ట్రకాంగ్రెసు సంఘమువారు సరిహద్దు రాష్ట్ర గాంధియను ప్రసిద్ధిగల డాక్టరు-ఖానుసాహెబుగారిని అసెంబ్లీకి అభ్యర్థిగా నిలువగోరి డాక్టరుగారికి వ్రాసిరి. నేను శక్తిగలవాడను సరిగా తెలుసుకొనలేదు గాన నిలువజాలను, అని డాక్టరుగారు కాంగ్రెసు కార్యదర్శి రామసింగుగారికి తంతివార్త నంపిరి. కాంగ్రెసు నాయకులు పెషావరువెళ్లి మరల డివిజనుల్లో డాక్టరుగారితో సంభాషించెదరు.

అసీమాలవ్యాలను తృప్తి పరచుటకు
కాంగ్రెసు యత్నము

వార్ధా, సెప్టెంబరు ౩—

ఇచట ౩ వ తేదీనాడు జరుగనున్న భారతకాంగ్రెసు కార్యసంఘసభకు హరిజన మాలవ్యా... అనిగార్లకు తీర్మానమును గూర్చి మరల ఆలోచించెదరు. ఈసభలో అనేక ముఖ్యవిషయములు చర్చింపబడును. కాంగ్రెసువారు ప్రస్తుతము పాల్గొనక పరిష్కారము సాధించుటకును, అభ్యంతరములు లేవనెత్తుటకును నేటి సభ యేర్పడినదని ఆసభ ఉదయమున వల్లభాయిగారు తెలిపిరి

కాంగ్రెసువారికిని అసి, మాలవ్యాగార్లకును గ్రాయ భారములు జరుగుచునేయున్నవి గతవారమున వార్ధాలో సూచనలు చేయబడెను. కలకత్తాలో జాతీయపక్షసభలో ఆమోదించబడిన తీర్మానమును కాంగ్రెసు సంఘమువారు ఆమోదించవలెనని అనుగారు తెలిపిరి. దీనినిగూర్చి ఆలోచించుటకు కార్యసంఘసభను జరుపవలెనని మాలవ్యా అనిగార్లు కోరిరి. కావున యీసభ ౩వ తేదీ నిశ్చట జరుగును. ఆసభలో జాతీయపక్ష తీర్మానములను గూర్చి ఆలోచించెదరు. పార్లమెంటరీ బోర్డువారు మాలవ్యా అనిగార్ల స్థానములలో నింకను యితరులను నియమించలేదు. కొన్ని రాష్ట్రములకు అభ్యర్థుల పేర్లనుగూడ ప్రకటింపవలసి యున్నది.

"హిందూసభవారిని అయిదుగురిని అసెంబ్లీ అభ్యర్థులుగా నిలుపుటకు మాలవ్యాగా రంగీకరించిరి, హిందూసభకును నేమనలిట్టి సాక్షికిని అంగీకారము కుదిరినది" అను వార్త అసత్యమని తెలిసినది.

భారతకాంగ్రెసు మహాసభ యేర్పాటులు

బొంబాయి, సెప్టెంబరు 1

కాంగ్రెసు మహాసభ మున్ముందు సభలు అక్టోబరు రెండవ వారమున నిచట జరుగును. ఆదివారమున కాంగ్రెసుశాలలో మహాసభమనే భారత ఖాదీప్రదర్శనమును స్వదేశీ బజారును జరుపుటకు ప్రదర్శనోపసంఘమువారు నిర్ణయించిరి.

అక్టోబరు ౨౩ వ తేదీ నుండి పోలీసుకవాతు ప్రదర్శనము జరుగును. ఇది చరిత్రలోనే అపూర్వమైన ప్రదర్శనముగా నుండునని తెలియుచున్నది. ఇట్టి ప్రదర్శనము జరుగుట ఇదే మొదటిసారి. చేనేతవాండ్లకు నేటినుండి కావలసిన సదుపాయములు చేయబడుచున్నవి.

"ఖాదీతో నుండెడి అభివృద్ధి వలన భారతదేశము — కాంగ్రెసు మహాసభకు బలప్రదముగా పనిచేసిన ఖాదీకి మించిన దున్నది. మీరు అందరును సరిగా సహాయ సహకారములు చేయుచు నిర్వహించి వాడుకలోనికి తెచ్చెదరుగాక. మీరు ప్రతినిధులకు శ్రీ శుభలేఖను మనఃపూర్వకముగా సేవచేయవలెను." అని గాంధిగారు వారికి బోధించిరి.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలలో అక్రమము

విచారణలో నారిమన్‌గారికి ఫిర్యాదితిట్లు

విన్న హైకోర్టులో కె. ఎఫ్. నారిమనుగారు విచారణ జరిపిరి. ఎన్నికలలో అక్రమములు జరిగినవని ఫిర్యాదు చేసిన వారిలో పంతులు అనువారు అసత్యముగా వచ్చెను. ఈవిచారణ జరుగవలెనని ఆతడు కోరెను. నారిమనుగారు సమ్మతించలేదు. ఫిర్యాది నారిమనుగారిని తిట్టసాగెను. విచారణ చేయుటకు విచారణ సాగింపవలెనని పంతులు పట్టుపట్టెను. ఆతడు వాదమును తెలిపెను. నారిమనుగారు ఫిర్యాదిని బయటకు పంపివేయుమని వాలంటీరులను పంపిరి. వాలంటీరులు రాగానే ఆతడు మున్ముందుకు వచ్చి నారిమనుగారిని తిట్టెను. ఫిర్యాది సభలో అలజడి చేయుచుండెను. నారిమనుగారు విచారణను నిలిపివేసి వెళ్లిపోయిరి కాని ఫిర్యాదు మాత్రము చాలాసేపటివరకు అచటనే యుండెను.

అడ్వొకేట్లు తమ ప్రకటన చేసికొనుట గౌరవము కాదు

అలహాబాదు హైకోర్టువారు క్రొత్తలు ఎన్నికల సందర్భమున నలుగురు అడ్వొకేట్లు "ప్రకటనను" చేసియుండిరి. ఇవిషయమై సెప్టెంబరు ౩ వ తేదీనాడు హైకోర్టు ఫుల్‌బెంచివారు "అడ్వొకేట్లు తమవృత్తికి సంబంధించిన విషయములను పత్రికాద్వారా ప్రకటన చేసికొనుట అడ్వొకేటు వృత్తికి అగౌరవకరమని" కఠినముగా శాసించిరి.

సంగ్రహ వార్తలు

ఉత్తరహిందూ మహాసభకు అధ్యక్షులుగనుండిన సర్ తేజ్ బహదూర్ సప్రూగారు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ఆ రాష్ట్రములో నిరుద్యోగమును తగ్గించుటకు ఉపాయ సూచన చేయుటకు నియమింపబడిన కమిటీకి అధ్యక్షులుగా నేర్పరచబడినారు.

భారత శాసనసభ సమావేశము ఆగస్టు ౩౧ వ తేదీనాడు ముగిసినది.

ఇంతవరకు పూసాలోనుండిన వ్యవసాయ పరిశోధనాలయమును అచటినుండి ఢిల్లీకి మార్చదలచి అందులకగు ఖర్చులను ప్రభుత్వమువారు కోరగా భారత శాసనసభలో పలువురు సభ్యులు ప్రతిఘటించి యిందుకై ఇంతటి వ్యయము బాగులేదని మార్పుట యోగ్యముకాదని ఆక్షేపించియుండిరి. ఎంతో చర్చ జరిగిన పైని పత్రికల వాదమునకూడ జరిగెను. అధ్యక్షుడు ఆగస్టు ౩౧ నాడు అసెంబ్లీవారు మార్పుకు ౩ లక్షల రూపాయలను మంజూరీ చేసిరి.

వరదలు

సంయుక్తరాష్ట్రములో తూర్పు భాగమంతయు వరదలచే బాధపడుచున్నది వీధులలోగూడ నీరు ప్రవేశించినది. రాజషాహి పడమటి కొసకు పడమటనుండు గ్రామము అనేకములు జలమయమయి ఒక సముద్రమువలె కన్పించుచున్నది ఇంతవరకు అచటివారికి సహాయము కల్పబడుటలేదు. గోదగిరి వద్దిగట్టున ౭౦ మైళ్లవరకునువరదు పల్లెలన్నియు జలమయములైనవి. జిల్లాలోని పల్లెలును మునిగినవి గోదాగిరిదరిలో స్త్రీలునుకూడ వసచుటలేదు. పైరు పంటలన్నియు పాడైపోయినవి. సహాయము చెయుటకు వారికి కూడ వీలగుటలేదు.

నిజాంరాష్ట్ర కవులు

కావ్యమాలనము ముగియుచున్నది. అచ్చు ప్రారంభము చేయుచున్నాము. మాకు దొరికిన లిస్టులో యిప్పటికి ౩౫౦ కవుల పేరులు కలవు. ఇప్పటికి ౧౪౦ మాత్రము వచ్చినవి. దినదినము క్రొత్తక్రొత్త పేరులు వినుచున్నాము. కాని మాకు వారి వివరములు దొరకకున్నవి. పలువురు కోరినందున భాద్రపద కృష్ణమువరకు గడువు పొడిగించుచున్నాము. కావున ఈ ౨౦ దినములలో నైనను వింకను పంపనివారు పంపగలరు. ఎవ్వరెవ్వరి వంశములో ప్రాచీనకవులుండిరో వారిపేరులు వారి ముద్రితా, ముద్రిత గ్రంథనామముల వ్రాసిపంపగలరు. ఈయవకాశము పోయిన మరల యిట్టిది మీకు దొరకదు. త్వరపడుడు.

[గో. ప. సం.]

తర్వాత పట్టిక.

౧౧౯ సీతాపిరాటమ్మ
౧౨౦ ఊటుక్కూరు అనంతరామయ్య
౧౨౧ అష్టావధాని భద్రపూరి సత్యనారాయణాచారి
౧౨౨ బండి వెంకటరామారెడ్డి అష్టావధాని
౧౨౩ బొల్లముకొండ వెంకటాచార్యులు
౧౨౪ అష్టావధాని చెల్లముకొండ నరసింహాచార్యులు
౧౨౫ శృంగారకవి కృష్ణాచార్యులు
౧౨౬ కం. రంగాచార్యులు
౧౨౭ నమిలికొండ నృసింహస్వామి
౧౨౮ చక్రపాణి నరసరాజు
౧౨౯ గుడిమంచి సుబ్రహ్మణ్యశాస్త్రి
౧౩౦ జోస్యం వెంకటాచార్యులు
౧౩౧ గోపాలదుర్గం శ్రీనివాస రాఘవాచార్యులు
౧౩౨ ,, వేదాంతాచార్యులు
౧౩౩ ,, కృష్ణమాచార్యులు
౧౩౪ చింతామణి నరసింహాచార్యులు
౧౩౫ చిదిరెమఠం వీరభద్రశర్మ వేదకావ్యస్మృతితీర్థ సాహిత్యవిశారద
౧౩౬ ,, వీరయ్య
౧౩౭ కంభం వీరరామయ్య
౧౩౮ ఇబ్బనూరు చంద్రయ్య
౧౩౯ అజ్ఞాత మహమ్మదీయ సోదరకవులు
౧౪౦ మఠం రామయ్య
౧౪౧ మాశేపల్లి వెంకట మాధవరావు
౧౪౨ పీ. రాఘవరెడ్డి
౧౪౩ చిత్తర్లశేషు వేదాంతాచార్యులు
౧౪౪ కొత్వాల్ రామరాట్

సంస్థాన వార్తలు

ఆల్వారు మహారాజు ప్రవాసము మఱికొంత కాలము

ఈమధ్య కొన్ని పత్రికలు రానున్న మార్చి నెలలో ఆల్వారు మహారాజాగారు తమసంస్థానమునకు తిరిగివచ్చెదరను అర్థము వచ్చునట్లు కొన్ని ప్రకటనలను చేసియుండెను ఇండియా ప్రభుత్వమువారి రాజకీయశాఖ ఆవార్తలనుజూచి అదెంతమాత్రము సత్యము లేదనియు, మొదట అనుకున్నప్రకారము ఆల్వారు సంస్థానములో ప్రభుత్వముయొక్క ఆర్థికదశ బాగుపడి పరిపాలనావిధానము చక్కబడి, ప్రజల సంపదవృద్ధియగునంతవరకు ఆల్వారుప్రభు సంస్థానముబైటనే యుండవలసియున్నదనియు, ఈపరకులు రెండేండ్లలోనే సిద్ధింపనేరవనియు, కాబట్టి మహారాజాగారు యిప్పట్లో సంస్థానమునకు తిరిగిరావీలులేదనియు తెలియబరచుచున్నది.

తిరువాన్కూరులో కాంగ్రెసు బహిష్కారము

దాని రద్దుకై ౪౮ నాయకుల విజ్ఞప్తి

కొట్యాం ఆగష్టు ౩౦—

తిరువాన్కూరు సంస్థానమున కాంగ్రెసు సంఘములు పనిచేయగూడదని యిటీవల సంస్థానమువారు ప్రకటించిరి ఈ ఉత్తరువును రద్దుచేయగోరుచు 48 మంది సంస్థానములోని ప్రముఖులు దివాను సాహిబుల్లాగారికి సహేతుకముగా లేఖను పంపిరి కాంగ్రెసువారిపుడు శాసనబద్ధముగా పనిచేయుచున్నారు గాన యీ ఉత్తరువు అనవసరమని వారు వ్రాసిరి ఈ ఉత్తరువును వెంటనే సంస్థానమువారు రద్దుచేసెదరని వీరు తలచుచున్నారు

ప్లీడర్లు సంస్థానపుకోర్టును తిట్టుట

కపుర్తల సంస్థానపు సెషన్సుజడ్జి హార్ భగత్ సింగ్, సాధుసింగ్, కర్తార్ సింగు రతన్ సింగు, కరీమాలిక ముస్లిమ్ ఇండియను పీనలుకోడు సెక్షను ౩౯౨ మరియు ౩౯౩ ల ననుసరించి మోపబడిన నేరములను విచారించుచున్నారు వారు రెండునెలల క్రిందట హోష్యార్ పూరునుండి పంపబడిరి వారివిచారణలో అత్యధికమైన ఆలస్యమేర్పడుటచే వారు కపుర్తల సంస్థాన ప్రభుత్వపు అడ్వొకేటును, సెషన్సుజడ్జిని తిట్టెను కపుర్తలజిల్లా మేజిస్ట్రేటువారికిపుడు సంకెలలు వేయించి తిట్టిననేరమునకై విచారణచేయుచున్నారు

భావనగరు యువరాజు దుర్గతి

భావనగరు యువరాజుకు డాక్టరు యింజక్షను చేయుచుండగా యింజక్షను మందు లోపలికిపోయి విరిగెను. సంస్థానపు ప్రధాన వైద్యాధికారియు, యింక గొప్ప డాక్టరును సమీపమున వేయుండిరి కాని యిపుడు యువరాజును బొంబాయికి దీసికొని పోవలసివచ్చెను అందువల్ల సంస్థానములోని ప్రజలందరు సంస్థానవైద్యశాఖ అసమర్థమైనదని అనుకొనుచున్నారు

బ్రాహ్మణయువతి విడాకులకు అనుమతిబొందుట

బరోడాలో లభించుట

శ్రీమతి మాలతిబాయి బి ఏ. పరీక్షలో నెగ్గిన విదుషీమణి మహారాష్ట్రిలలో ఒకటైన బ్రాహ్మణ కుటుంబమునకు చెందినది శాంగ్లి రాజాగారి సోదరుడగు విఠల చింతామణి పట్వర్ధనుగారు మదరాసులో బారిస్టరుగా పనిచేయుచుండగా శ్రీమతి మాలతిబాయిగారికిని పట్వర్ధనుగారికిని 1917 జూనులో ఆలండీలో వివాహము జరిగినది 1921 వరకును దాంపత్య మనుకూలముగా జరిగినది పిమ్మట పట్వర్ధనుగారికి వైరాగ్య మధికమైనది యావజ్జీవమును బ్రహ్మచర్య దీక్షను బూనుటకతడు నిశ్చయించెను భార్యను వదలివేసి యింటినుండి వెళ్లిపోయెను వివాహమును రద్దుచేయుట కతడంగీకరించెను కాని బ్రిటిషు యిండియాలో విడాకులచట్టము బ్రాహ్మణులకు పనికిరాదు గాన మాలతిబాయిగారును పట్వర్ధనుగారును బరోడాకెళ్లి అచట కొంతకాలము నివసించి, ఆసంస్థానముయొక్క వారసత్వపు హక్కులను బడసి. పిమ్మట విడాకులదావా దాఖలుచేయబడెను వివాహమును రద్దుచేయవలయునని యిదరును కోరిరిగాన, బరోడా సిటీ మేజిస్ట్రేటుగారీ రీతిగా తీర్పుచెప్పిరి "ఇండియాలో బ్రాహ్మణులలో విడాకులచట్టము ప్రకారమిదివరకు ఏవివాహమును రద్దుచెయబడలేదు బరోడాలో నీచట్ట మామోదింపబడిన పిమ్మట బ్రాహ్మణులకు సంబంధించిన మొదటిపుర స్కార మిదియే

కపుర్తల హిందువుల అదృష్టము

కపుర్తల సంస్థానములో యిదివరకు హిందువులును సిక్కులును కొందరు తమ భూములు సంస్థాన ప్రభుత్వము వారిచే యాక్రమింపబడగా తాము తమభూములను యింపను వదలిపెట్టి బ్రిటిషు యిండియా భాగములకు వలసపోయియుండిరి. ఇపుడు కపుర్తల హిందువులకును సిక్కులకును నియంతయగు పండిత్ దౌలతురావుగారికి ఫగ్వారా తహసిల్దారునుండి వచ్చినజాబు ఏమనగా, "బ్రిటిషు యిండియాలో యెంతమంది పోయినారు? తెలిపినచో వారివారి భూములు తిరిగి వాపసు యీయబడును" అని

పెండ్లికాని వారిని ఉద్యోగములనుండి

ఊరబెరుకుట కాజ్ఞ

నేడు అనేక దేశములు జనసంఖ్య ఎక్కువగుచున్నదనియు, తగ్గించుట అవసరమనియు తలంచి సన్మ నిరోధమార్గముల నవలంబించుచుండ జర్మనిలో హిట్లరుగారి నాజి అధికారముక్రింద వచ్చిన వింత యాజ్ఞను చూడుడు ౨౫ ఏండ్లకులోబడి పెండ్లికాని స్త్రీ పురుషులెవరుగాని సర్కారి ఉద్యోగములలోగాని లేక ఏ ఖాస్గి నౌకరిలోగాని నున్నచో వారిని ఊడబెరుకవలసినదని హిట్లరుగారి ప్రభుత్వముయొక్క యాజ్ఞయైనది ఈ తీసివేయబడినవారి స్థానమున పెద్దకుటుంబములుగల వయస్సులో పెద్దవారు నియోగింపబడుదురట హిట్లరు తనదేశముయొక్క సేనను ఎక్కువచేయ దలంపులేనివో మఱియేమి ఈ విధానమునకు కారణమగును?



కంటిబాధ చెప్పుటెల్లు?

కళ్లునీరుకమ్ముట మండుట, దురదలు, చిట్లించుట, తిరుగుట, మెల్ల, మసక, తలనొప్పి, నరములులాగుట, మందవుచూపు, అలసట, చిన్నగొట్టుతనము, హిస్టరియా, మూర్ఛ, నరముల దౌర్బల్యము, అక్షరములు ప్రాకుట, మసకబారుట, చదువునపుడు కునికిపాట్లు, ఎక్కువకాలము చదువనిచ్చలేకుండుట, బడినుండి పారిపోవుట, తడుముకొనుట, చదువునందు వెనుకంజవేయుట, పుస్తకముల మామూలు ప్రకారముంచుకొనకుండుట (అడ్డగా వంపుగాగాని బహుదగ్గఱగా గాని లేదా బహుదూరముగా గాని నుంచుకొనుట).

ఈ పై లక్షణముల నశ్రద్ధజేయుచో రోగికి నీరసస్థితియు నరములదుర్బలత్వము, పనిచేయజాలమియు, మిక్కిలి బాధయు, వెనుకబడియుండుటయు, రెప్ప లల్లార్చుటయు, అలసటబడిన చూపును, కనురెప్ప వెంట్రుకలు పూర్తిగా నూడిపోవుటయు, కంటిచుట్టును నల్లని చారలును, నీరుక్రమ్మునట్టి నేత్రముల చుట్టును మడతలును, మందమైన కనురెప్పలును సంప్రాప్తమగును.

ఈ పై లక్షణములు నేనైనను సందేశమును (అనగా నేత్రవైద్యుల సహాయమును బొందుము) దెలుపును. పాఠశాలకు బోవు బాలకులు తమ యపాయమును గుర్తించజాలని పసితనమున నుండుటచే నింగ్లాండు, అమెరికా దేశములయందు విద్యాచట్టమే నేత్రవైద్య ప్రవీణులను, తలిదండ్రులను, నుపాధ్యాయులను, మనోనైతిక భౌతికారోగ్యముల కొంతవఱకు కృశింపజేయు నీపై లక్షణముల నివారణచేయ నియమించుచున్నది.

దృష్టి సరిగా నానక (నల్లబల్లపైనుండు దానిని చదువజాలక) చదువునందు వెనుకబడియుండు పలువురు బాలురు పాఠశాలయందు బండలని పిలువపడుచున్నారు. కాని తోడిబాలురలో వెనుకబడియుండుటకు వారినేత్రములు సరిగా నుపయోగింపబడ లేకుండుటయే కారణము.

పరిశీలనగల యుపాధ్యాయులకు, కొంతమంది బాలురు తలనొప్పిచే బాధ పడుటయు, కునికిపాట్లు, నేత్రములయందలి నరముల బలము తగ్గిపోవుటచే గలుగు యలసట, తత్కారణమున సాయంత్రము రెండుగంటలగు సరికి వచ్చునావలింతలు, మామూలుగా గోచరించు సంగతులే. ఇట్టి సందర్భముల పిల్లవానిచే మానసికముగ పనిచేయించుట నేరరూపమగు యపాయము. ఏలయన నేత్రములు పైనజెప్పిన నరసంబంధమగు రుగ్మతలకు కారణమై పిదప చికిత్సకు కష్టతరమై యుండును.

పైనచెప్పిన లక్షణముల గుర్తించియు నేత్రవిషయమగు సంగతులును మాచే నుచితముగా సప్లయి చేయబడును. అవి యుపాధ్యాయునిచే నేత్రరోగముల కెంజయగువారిని గుర్తింపజేయును. కంటికి శ్రమయెక్కువ లేకుండుటకై వారిని స్కూలులో నల్లబల్లకు దగ్గఱగా కూర్చుండ బెట్టవలయును.

బాలురకై, బ్రద్దలగునప్పుడు నలుసు వెగరబడకుండునట్టి 'స్ప్లిన్టెనియల్ లెన్సెస్' సప్లయి చేయబడుచున్నవి. గావున సులోచనముల ధరించి యాటలాడు బాలురకు ప్రమాద వశమున బ్రద్దలయినను నివి సురక్షితములు.

హారీ అండు కో

సులోచనముల వర్తకులు, నేత్రవైద్య ప్రవీణులు (లండన్)

124, జేమ్సువీధిసికింద్రాబాదు.

శవమునకు పెండ్లి

శవమును పెండ్లియాడవచ్చునిన్నార్పి మీకు తెలియునా? ఈమధ్య లయొనల్ క్రొడెక్ అను ఒక ఆంగ్లేయ యువకుడు మిల్ భానియా అను యువతిని పెండ్లియాడదలచెను ప్రయత్నములన్నియు సిద్ధములయ్యెను. ఇంతలో వధువుకు హఠాత్తుగా ఏదో వ్యాధి సంభవించెను ఆ వ్యాధితో ఆమెకు ఒక నిద్ర విడువని నిద్ర యేర్పడెను వైద్యులెంత ప్రయత్నించినను ప్రయోజనము లేదాయెను తుదకు వివాహ ముహూర్తమునకు ముందురోజు ఆయువతి మరణించినట్లు వైద్యులు ప్రకటించిరి వరునికి పిచ్చియెత్తినట్లయ్యెను ఆయినను అతడు శవమునే పెండ్లియాడుటకు నిశ్చయించి ఆతని స్నేహితులాతని యాప్రయత్నమునుండి మాన్పించుటకు ఎంత ప్రయత్నించినను వినలేదు, రాజకీయ సంబంధమైన మతసంబంధమైన పెద్ద అధికారులవద్దకు అవిషయము గొంపోబడగా వారును చట్టము సంబంధమైన ఆక్షేపణ లేదనియు లేదని చెప్పినందున సరిగా నిర్ణీత ముహూర్తమున వివాహము జరిగెను. ఆరాత్రే శవము పెట్టెలోనుండి సజీవమై లేచెను ఇప్పుడు డాక్టర్లు చెప్పునదేమనగా మొదట తాము మూర్ఛను చావుయని పొరబడిరట అయువకుడు శవమునే పెండ్లికావలెనని నిర్బంధించనిచో సజీవముగా ఆయువతి పూడ్చిపెట్టబడియుండెడిదే

'న్యాయవాదవృత్తి గొప్ప చెడుగు'

"నాగరికతయొక్క అభివృద్ధిని ఆటంకపరచుటకు కొంతకుపుండుకంటెను, ప్లేగుకంటెను కూడ న్యాయవాదులు ఎక్కువచేసియున్నారు" అని న్యూయార్కు నగరముయొక్క మేయరు (పురపాలక సంఘాధ్యక్షుడు) అగు ఫయోరెల్లోలా గుర్డియాగారు చెప్పినారు. వారింకను చెప్పినదేమనగా "న్యాయవాది వృత్తి గొప్పచెడుగు అయితే అదిలేకుండ మనకార్యము కొనసాగకపోవుట మన దురదృష్టము. ఇంత మ.అ మేయరుకు వచ్చిన కష్టమేమనగా ఆయన ఏపనిగాని తలపెట్టగానే న్యాయవాదులు చట్టముల యాక్షేపణలను అడ్డము పెట్టువారట దానితో ఆయనకు విసుగెత్తినది.

చీపురుదెబ్బతో దయ్యము పారిపోవుట

సిలిగురి, ఆగస్టు ౨౩ —

ఈ యూరికి మూడుమైళ్ల దూరమునందున్న ఒక తేయాకుతోటలో పనిచేయు ఒక పనీ అనుమనిషి ప్రక్కన వాగునదిలో స్నానము చేయుచుండి, "వచ్చి కాపాడుడు" అని అరచెను, అది వినినవారు అక్కడికి పోయిచూడగా ఆమె ఒడ్డుకొంగగ పడియుండెను. డాక్టరు పరీక్షచేసి నిష్ప్రయోజనము తెలిపెను తరువాత ఒక వృద్ధమంత్రజ్ఞుని రప్పింపగా ఆ స్త్రీ లేచికూర్చొని తానొక స్త్రీ అనియు, గర్భవతిగ నున్నప్పుడు తనను తనయాము పుస్కరించెననియు అందుచేత యిప్పుడు ఈమెను పట్టుకొంటిననియు పల్కెను అతడు మంత్రము ఉచ్చరించి చీపురుకట్టతో కొట్టగా ఆ దయ్యము పోయినది ఇది తేయాకుతోటదారునికి ఆశ్చర్యము కలిగించినది

ఇజిప్టులో స్త్రీలకు సినిమా నిషేధము

మిసరు అను మారుపేరుగల "ఇజిప్టునందు స్త్రీలు సినిమాలను చూడగూడదని శాసనమున్నదట! అయినను, యూరపియను స్త్రీలవిషయమునమాత్రము ఈ నిర్బంధము లేదట'

స్త్రీలు గోషాలలోనుండవలయునను ఆచారముగల మతములందు ఇట్టిశాసనము విచిత్రముకాదు! ఇంతకంటె కొన్ని భలానిఫలానిచిత్రములు చూడగూడదని నిషేధించుచుండిన బాగుగనుండెడిదేమో మనరాజ్యమున స్త్రీలకిట్టి నిర్బంధము కలుగదుగదా!

కూటికిలేక చెల్లెలినమ్మట

గంగానది వానల ప్రవాహములవలన, బాధపడిన ప్రాంతములో ఫైజాబాదుజిల్లాలో మహబూబ్నగర గ్రామవాసియగు దీనారాం అనువతడు అనేకరోజులు తిండిలేకపోగా తనచెల్లెలిని మరియొక గ్రామీణునికి అమ్మెనట, వెలరూ ౫లు ఒక మణుగు ౩౦ శేర్లు బియ్యము.

ఆహారమునకు చిత్తస్వాస్థ్యమునకు సంబంధము

(పి మహాదేవయ్యగారు, బొమ్మరాసుపేట)

బుద్ధింలుంపతి, యద్ద్రవ్యం మదకారి తదుచ్యతే

(శార్ఙ్గధర, ఆ ౪ శ్లో ౨౧)

బుద్ధివినాశముచేయు పదార్థములన్నిటికిని మదకారులనిపేరు, అట్టిపదార్థములెన్నెనను భుజింపకూడదనియే భావము సంపూర్ణానందము చిత్తస్వాస్థ్యముచే కలుగును, చిత్తస్వాస్థ్యము చిత్తమును విషయాసక్తినుండి మరలించినప్పుడే కలుగును. విషయవిధ్వంసకమార్గములలో ఆహారనియమము ఆత్యావశ్యకమైనది సామాన్యముగ మనముభుజించుఆహారము బుద్ధిచాంచల్యకారణములైన తామసాదిగుణోత్పత్తికిదోహదము, ఇట్టిఆహారనియమత్యావశ్యకత గమనించియు, గమనించకయు మానవుడు సత్వవిశుద్ధిని, ఆత్మోన్నతిని పొందుటయుగాని, పొందకపోవుటయుగాని జరుగుచున్నది ఆహారనియమము పాలించకుండుటవలన యేర్పడును. పాలింపకుండువారు భౌతికముగ వాతాదిరోగములచేతను, మానసికముగ కామాదివిషయేచ్ఛలచేతను బాధనొందుటయేగాక, జీవితపరమావధి గమనింపజాలకపోవుటయు, తుదకు పశుతుల్యులగుటయు సంభవించుచున్నవి. ఆహారము ప్రకృతిసిద్ధమైనది గానుండి, మితముగా భుజించబడినచో చిత్తస్వాస్థ్యము, నిర్వికారతయు గల్గునను టకెంతమాత్రము సందియము లేదు పరిపక్వములగు ఫలములును, కందమూలాదులు, క్షీరములు మొదలగునవి ప్రకృతిసిద్ధములైనను దీనములు స్నాయువృద్ధిచె విత్తవికారహేతువులని అనుభవముగా కనుగొనినవారలలో మహాత్మగాంధీగారు ఒకరు వీరీవిషయమై తన స్వీయచరిత్రయందు వివరీకరించియున్నారు అయితే కేవల ప్రకృతిజన్యములగు పదార్థములవలన భౌతికబలము అనగా శరీరపుష్టియును పరిమాణమును కొంతవరకు తగ్గునుగాని ఆత్మతగ్గవలదియును మానసిక వికాసమును విషయశాంతియును కలుగును శ్రీకృష్ణభగవానుడు "విషయా వినివర్తంతే నిరాహారస్య దేహిన," యని అర్జునునకు హితోపదేశము కావించినాడు అయితే ఆహారమును సంపూర్ణముగ వదలిననేకదా యని యనిన స్నాయువృద్ధికరములు కావటియు, సాత్విక ములుమనకు అశుపదార్థస్వీకరణమువలన విషయాస్వాదము వరించుట కవకాశము లేకపోకేదు ఇట్టిఆహారనియమ మాచరించినపిదప కలుగుసత్వము శుద్ధము, సాత్వికశుద్ధికలిగిన తరుపరి వెయబడు ప్రకృతిధర్మము కళ్యప్రీతికొరకే యుండును. అపుడు స్వార్థమునకు తావుండజాలదు కేవలము పదార్థమేయుండును పదార్థ ప్రతిపాదనయుందే సర్వభూతానుకంప మిమిడియున్నది దానియందే యజ్ఞాకము "అంతర్వ్యాపితములు. తీం-లను వలిగేమ అనందానుభవము రసమయుమని భావింపబడు చున్నది, రసోవైసః" అను శ్రుతివాక్యమునకు అర్థ్యమగుచున్నది

రాత్రిళ్లు మోటారుహారను శబ్దనిషేధము

ఇంగ్లాండు రాష్ట్రముయొక్క రాజపాకల కార్యామంత్రి ఈమధ్య లండనునగరములో రాత్రివేళల ౧౧౨ గంటలు మొదలుకొని తిరిగి ఉదయము ౭గం|| లు అనువరకు మోటారుహారనులను ప్రయోగింపరాదని హుకుము చేసియుండిరి ఈ రాత్రివేళల మోటారుహారనులను ప్రయోగించుటవలన పౌరులకు నిద్రాభంగముకలుగునని ఇట్లు ఆజ్ఞచేయబడినది ఇపుడు ఈ ఆజ్ఞవలన జనులు చాలాసుఖించుచు మంచి ప్రశంసాలేఖలను పంపుచు, జిల్లాలలోకూడ ఇట్టిహుకుమును అమలుపరచిన బాగుండునని సూచించుచున్నారు

కోతి వృషణములతో కోతిబుద్ధి వచ్చుట

జర్మనీలో డాక్టరు వారొనాఫ్ అనువారు ముసలివారిని యువకులను జేయుటకు ముసలివారి వృషణములను అపరేషను తో తీసివేసి వాటిస్థానమున మంచికోతి యొక్క వృషణములను పెట్టు ఒకవిధానము సఫలమైనది అనేక సందర్భములలో జయమునుగాంచియుండుట సర్వజనవిదితమేగదా అయితే యిపుడు అపజయమువలన విచిత్రమగు నిదర్శనమొకటి యగపడుచున్నది జోసెఫ్ సింకోవీస్ అను ప్రొఫెసరు ఒకడు కోతి వృషణములను పెట్టించుకొన్నతరువాత అతనికి కోతియొక్క స్వభావము యేర్పడినదట ఆతడు కోతులంతను ఆహారమునే తినుచు, కోతివలెనే అరచుచు, కోతివలెనే చెట్లపై సంచరించుచు కాలము గడుపుచున్నాడట. బుడాపెస్టు పోలీసువారు యిప్పుడా ప్రొఫెసరువిషయమై విచారించుచున్నారట.

బాలుల — కవులు

గోలకొండ కవులసంచిక

శ్రీ నిజామాంధ్ర సోదర మహాశయులకు
ఒక సూచన

గోల్కొండ కవి సంచికా ముద్రణమును గూర్చి శ్రీయుత ప్రతాపరెడ్డిగారిని, వారికృషిని పదింబదిగ నభినందించుటలో దృష్టి వహించి సంచికాగమనమునకై నిరీక్షించుట సోదరాంధ్ర మహాశయులకు సమంజసము కాదు. ఏతదుద్యమ నిర్వహణ భారవహులకైనను ఉత్సాహజనకము కాదు. ఈసంచిక గోల్కొండ పత్రికా సంబంధముకాదు. కేవలము స్వీయరాష్ట్రాంధ్ర సోదరాభిమాన పురస్కృతమయి, సోదర వ్యక్తి ప్రతిష్ఠాప్రదర్శనార్థమయి వ్యాసరచయితల ఛాయా చిత్రములతోను వ్యాసరాజములతోను వెలువడనున్న ప్రత్యేకసంచిక. బహువ్యయప్రయాసా సంకలితమనుటవిజ్ఞులకుద్యోతకమే. శ్రీయుత ప్రతాపరెడ్డిగారి శ్రమబాహుళ్యమునకు వారియెడ నిజామాంధ్రులు శాశ్వత కృతజ్ఞతాబద్ధులగుటకన్న వేరుశరణ్యము మృగ్యమేకావచ్చును కాని ఆర్థిక విషయమునందును యథాపూర్వకముగా దాసోహమని కృతజ్ఞతాంజలుల నిడుటకంటె హేయము వేరొండు నాస్తి. ప్రస్తుత దేశార్థిక విషమ పరిస్థితులనుబట్టి స్వీయపత్రికానిర్వహణమే కష్టతరమగుడు ప్రత్యేకసంచికా ముద్రాపకులగు ఆర్థిక సహాయ మనపేక్షణీయమనుట అసంభావ్యము, అపేక్షింపలేదని యూహించుటయు ప్రశస్తముకాదు. సంచికాముద్రాపకులకు బాకీపడిన కృతజ్ఞతాఋణభారమురమును కొంతవరకైనను తగ్గించుకోదలచిన, వ్యాసకర్తలేకాదు తదితర గోల్కొండ పత్రికాభిమానులెల్లరును సంచికామూల్యము కొక మాప్యముగ నిర్ణయించి యెదన్మూల్యమునకు సంచికను వి. పి. గా బడయగోరుట గౌరవ భాజనము సముచిత కార్యభంగి. ఇదియ వేడికోలు సూచన.


కొల్లాపూరు
దిి. ౨౧-౮-౩౮ } మిత్రుడు,
యం. ఉమామహేశ్వరరావు.

శాసనసభలో గోలనాపుటకు ఉపాయము

స్పెయినుదేశపు శాసనసభలో ఒక యెలక్ట్రికు గంట గలదు. అది శాసనసభాధ్యక్షునివశములో నుండును. శాసనసభలో అందరు ఎలుగెత్తి మాట్లాడుచుండుటవలన గోలయేర్పడుచో దానిని ఆపుటకు అధ్యక్షుడు ఆగంటను వాయించును. ఆగంటశబ్దములో ఒకరిమాటొకరికెంతమాత్రము వినపడదు గాన సభ్యులగోల ఆగిపోవును.

పోలీసును కొట్టిన ఆంగ్లో యిండియను స్త్రీ అదృష్టము

యద్వర్డు అనునతని భార్యయగు ఒక ఆంగ్లోయిండియను స్త్రీ లాహోరులో ఒకనాడు టాంగాలో పోవుచుండగా ఆటాంగా తప్పుదైరులో పోయినందున పోలీసు కానిస్టేబిలు ఆటాంగాను అడ్డగించెను టాంగాలోనున్న ఆంగ్లోయిండియను స్త్రీకి అంతట కోపమువచ్చి కానిస్టేబిలు చెంపపైకొట్టెను అందుకు ఆమెకు రూ. ౨౦౦ ల జుర్మానా విధింపబడెను తర్వాత ఆమె సెషన్సుజడ్జీవద్ద అప్పీలుచేయగా ఆమె జుర్మానా రూ. ౫౦ లకు తగ్గింపబడినది.


టానిక్కులు "సద్వైద్యశాల", నర్జగూడు తైలములు
నర్జగూడు పండితుడి
జీవసుధ మహాసౌభాగ్యపుంతి బ్రాహ్మీప్రాశ
డిపో: శ్రీ ప్యాగారిమేడ [స్టాకుంచుకొనువారు] హైదరాబాదు, సికిందరాబాదు, హన్మకొండలలో గలరు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్,

హైదరాబాదు — దక్కన్.

అన్ని తరగతుల స్త్రీల సౌకర్యార్థము మేము తగిన అర్హతగల అధికారిణియొక్క నిగరాని క్రింద ఈమధ్య మంచివర్గా యేర్పాటులతో స్త్రీశాఖ నొకదానిని ప్రారంభించినాము. తమ స్వంత బ్యాంకింగు వ్యవహారమును స్వయముగా జరుపుకొనదలచియు, తగిన సౌకర్యములు లేనందువల్ల అట్లు జరుపుకొనజాలని హైదరాబాదు స్త్రీలు యిప్పుడు ఈశాఖద్వారా తమ ధన వ్యవహారములను త్వరగాను, సుఖముగాను జరుపుకొనవచ్చును. మేము చేసిన ఈ క్రొత్త యేర్పాటు హైదరాబాదులో ఇంతవరకెన్నడుగాని చేయబడనట్టిది. అన్ని తెగల స్త్రీలు వారికి మేము చేయదలచిన సహాయమునకు మమ్ములను అభిమానించి ఈ విషయములో మా సేవవలన లాభము పొందెదరు గాక.



స్వతంత్రము పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు
స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1 జీతము లేక మంచికమీషను	4 శాశ్వతోద్యోగము
2 పరంపర వేతనము	5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
3 ప్రావిడెంటు ఫండు లాభములు	6 మీ జయమునకు కావలసిన వసతులు

మీ విజయము స్థిరము

ఏలననగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అకత్త లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలు వాలీనా నెలములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు —

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ & జి అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ.

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు
సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము	రు ౧౦,౦౦,౦౦౦
(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలగ విభజించబడినవి)	
జారీచేయబడిన మూలధనము	రు ౧,౫౧,౦౦౦
చందావేయబడిన మూలధనము	రు ౧,౩౫,౭౦౦
వసూలు చేయబడిన మూలధనము	రు ౧౧౯,౩౫౦
ప్రస్తుతము జారీచేసిన మూలధనము	రు ౭,౪౯,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలు వేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	రు౧౦
అల్లాటుమెంటు చెసిన మూడు నెలలలోగా యివ్వవలసినమొత్తము	రు౨౦
తరువాత ఆరు నెలలలోగా యివ్వవలసినది	రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరముల జన్మదినోత్సవ సందర్భమున... మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో చేరబడునట్లు చేయుటకును ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చించుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనగోరుచున్నాము.

ఈ బ్యాంకు ఇంతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు, ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డుఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని, వ్రాసిన బడయగలరు

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు ప్రాణోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయ సూచనలు

నయివ్యాధులలో దేనిచేతనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.
౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
..., బ్రాడ్వే, మద్రాసు.

ప్రకటన.


యిందుమూలముగా మీకు తెలియచేయునది యేమనగా జె. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటేటివ్, సికింద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసునుంచి ౧౯-౭-౩౪ నుంచి తీసివేయడమైనది గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటకాని చేయకూడదు.

బీ. నరసింహాం,
మేనేజరు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాకీకల్దారు జంత్రి	0-2-0
క్లాస్ సుబాలిస్వత్తులు 100 కి	2-0-0
ప్రామిసరీనోట్లు	2-0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము త్రూప్బజారు
హైదరాబాదు (దక్కన్).



సర్వస్‌గోల్డుబ్లేడు ధరలో అన్నిటికంటె గొప్పదికాదుకాని గుణములో అన్నిటికంటె గొప్పది. ఉపయోగించువారికి సంతృప్తి గ్యారంటీ, వర్తకులకు లాభము గ్యారంటీ. ప్రతిచోటను అమ్మబడును.

సెక్యూరిటీ కట్టదలచిన ఏజంట్లు దరఖాస్తులను పంపుకొనవచ్చును

పోస్టుబాక్సు నెం. "౩౦౩౯"

బొంబాయి.

ప్రతివిధమగు బ్యాంకు వ్యవహారములు, హాలీ కల్దారు మార్పులకు నమ్మకమైన కేంద్రములు

జి. రఘునాథమల్, బ్యాంకరు

టెలిఫోను నెం. ౨౪ హెడ్ ఆఫీసు — చాదరుఘాటు } హైదరాబాదు దక్కన్ { టెలి ఫోను నెం. ౨౦౫ బ్రాంచి — పత్తరుగట్టి.

మెస్సర్సు థామస్‌కుక్ అండ్ సన్సు లిమిటెడు, బ్యాంకరుగారి హైద్రాబాదు ఏజంటు

ఏజన్సీలు:—లండన్, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, ఆగ్రా, లక్నో మొ॥

బ్రాంచి — మహాశయుల వ్యవహారముల సౌకర్యార్థమై మా బ్యాంకుయొక్క శాఖ పత్తరుగట్టి పర్కారి తపాలాఫీసు సమీపమున తెరవబడినది అచట బ్యాంకింగుయొక్క సర్వ వ్యవహారములు హాలీ కల్దారుల మార్పులు, తగుసౌకర్యములతో జరుగును.

స్పెషల్ (ప్రత్యేక) సేవింగ్సు బ్యాంకునుండి వారమున రెండురోజులు చెక్కులద్వార పైకము వాపసు తీసికొను సౌకర్యము.

ఖాతాదారుల సౌకర్యార్థమై పైకమును వాపసు తీసికొనుటకై ఈ ప్రత్యేకశాఖ ఏర్పరుపబడినది.

వెండి బంగారు నగలు తగువడ్డీపై గిర్వుపెట్టుకొనబడును.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభముపొందుడు.

ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారముచేయుచున్నది.

ప్రకటనరేట్ల వివరములకు:—"మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు,

అత్యుత్తమమగు పరీక్షింపుడు

వెల స్వల్పము ఘనసుఖకము

శ్రీకృష్ణాసోపు ఫ్యాక్టరి నిజాం సబ్బు

బహుమతి చీటీలు

మేము మా నిజాంసబ్బు డబ్బాలలోను పుడాలలోను క్రిందవ్రాసిన వివరము ప్రకారము బహుమతిచీటీలు వుంచియున్నాము. నకిలి సబ్బువలన కల్గునష్టమునుండి తప్పించుకొనుటకుమాత్రమే యీపద్ధతి అవలంబింపబడినది దేశీయులు, దేశవస్తువులయందు ప్రీతిగలవారై దేశీయఫ్యాక్టరీలను ప్రోత్సహించుటకు ఈ తరుణమును పోనివ్వక ఖరీదుచేయుదురని కోరుచున్నాము. మా నిజాంసబ్బు మ. ఘ. వ. శ్రీ నిజాంరాష్ట్రమందంతటను బరారుదేశమందును ప్రసిద్ధికొంది చాలాయెక్కువగ వాడబడుచున్నది అది హైద్రాబాదు సికింద్రాబాదులలో చిన్న, పెద్ద దుకాణములలో అమ్మబడుచున్నది. వెల పుడా ౧ కి రు॥ ౦౹-, డబ్బా ౧ కి రు॥ ౦౹౽- ఈధరలు కేవలం హైద్రాబాదు సికింద్రాబాదు నిమిత్తమే. ప్రతి పుడాడబ్బాలో మూడుకోళ్ళ బిళ్లలుపుండును యీ లాభకరమయిన సమయమును పోగొట్టరని నమ్ముచున్నాము.

బహుమతుల చీటీల వివరము

౧	తరగతి బహుమతి-చీటి	రు॥	౧౦ లు
౨	,,	,,	౫ లు
౩	,,	,,	౩ లు
౪	,,	,,	౨ లు

పయిన్వ్రాసిన బహుమతిచీటీలు నిజాంసబ్బు యొక్క డబ్బాలలోనయినను పుడాలలోనయినను దొరికినచో దయచేసి సికింద్రాబాదు మాదుకాణములో తెచ్చియిచ్చిన చీటీలోవ్రాసిన పైకము యివ్వబడును. మా నిజాంసబ్బు డబ్బాలపయినను పుడాలపయినను N S. అనుముద్ర వుండును. బాగుగా చూచుకొని ఖరీదుచేయవలెను బహుమతి చీటీలపయిన కాశేరుక్రిష్ణయ్య తెలుగు దస్కతువుండును లేనిచో బహుమతులుయివ్వబడవు.

ప్రొప్రయిటర్సు మ్యానేజింగు ఏజంట్లు,

కాశేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్స్.

౧౫౦౦, మహాంకాళి గుడివీధి, సికింద్రాబాదు—దక్కన్.

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనను

పోగొట్టును.

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము గలిగించును.

ఒకబుడ్డి వెల ౧ రూపాయి.

పోస్టుఖర్చులు ౯ అణాలు.

ఎల్లచోటులందును దొరకును.

K. T DONGRE & Co,
GIRGAUM, BOMBAY.



మంచివి

చాల మంచివి!!

అన్నిటికన్న మంచివి!!!

యేమనగా

వస్త్రములు——————యెక్కడ

ఆర్. ఆర్. గోపాల్ గారి దుకాణములో

REG. No. N 45

Reg. No. M. 2185

23

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy